



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక :64 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 9 నవంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :64 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 9 NOVEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## జగన్ పిటిషన్ పై ఎన్సీఎల్టీలో
# విచారణ వాయిదా

తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను ప్రతివాదులుగా పేర్కొంటూ జగన్ పిటిషన్

తనకు తెలియకుండా షేర్లు బదిలీ చేసుకున్నారని ఆరోపణ

షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి

కౌంటర్ దాఖలుకు సమయం కోరిన విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ తమ కుటుంబ ఆస్తుల వ్యవహారంలో నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్సీఎల్టీ) లో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఈ పిటిషన్ లో ఆయన తన తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను ప్రతివాదులుగా పేర్కొనడం సంచలనం సృష్టించింది.

తనకు సమాచారం అందించకుండా తల్లి, సోదరి షేర్లు బదిలీ చేసుకున్నారని జగన్ తన పిటిషన్ లో ఆరోపించారు. షేర్ల బదిలీ ఫారాలు సమర్పించకుండానే తమ పేరిట మార్చుకున్నారని వివరించారు. జగన్, వైఎస్ భారతి, క్లాసిక్ రియాలిటీ పేరిట షేర్లు కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని తన పిటిషన్ లో కోరారు. 51.01 శాతం షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా, ఎన్సీఎల్టీ ఈ పిటిషన్ పై నేడు విచారణ చేపట్టింది. వాదనల సందర్భంగా... కౌంటర్ దాఖలు చేసేందుకు కొంత సమయం కావాలని విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది ఎన్సీఎల్టీని కోరారు. అనంతరం, ఎన్సీఎల్టీ విచారణను డిసెంబరు 13కు వాయిదా వేసింది.



---

చెరువు కబ్జా నోటీసుల
## వెనక రాజకీయం.. మండిపడ్డ కేతిరెడ్డి

- హైకోర్టులో కేసు విచారణలో ఉందని వెల్లడి
- కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కేసు వేస్తానని వివరించిన మాజీ ఎమ్మెల్యే
- ప్రభుత్వం మారిన నాటి నుంచి అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**ధర్మవరం పట్టణంలోని చిక్కవడియార్ చెరువును ఆక్రమించారని అధికారులు పంపిన నోటీసులపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తాజాగా స్పందించారు. తన కుటుంబ సభ్యుల భూములకు సంబంధించి అన్ని అంశాల్లోనూ క్లియర్ గా

వివరాలు 2లో..

---



## స్కూటర్ ఎంత ముఖ్యమో ఆమె పరిస్థితి చూస్తే అర్థమవుతోంది

- చోరీకి గురైన బైకులను రికవరీ చేసిన ఏలూరు పోలీసులు
- ఓ మహిళకు స్కూటర్ అప్పగింత
- తన స్కూటర్ ను చూసుకుని కన్నీటిపర్యంతమైన మహిళ
- తన హృదయం చలించిపోయిందన్న సీఎం చంద్రబాబు

**పెన్ పవర్ డెస్క్:**ఏలూరు పోలీసులు చోరీకి గురైన బైకులను రికవరీ చేసి, వాటిని సొంతదారులకు అప్పగించారు. గడచిన 3 నెలల కాలంలో దాదాపు 250కి పైగా బైకులను యజమానుల చెంతకు చేర్చారు. ఓ మహిళకు చెందిన స్కూటర్ ను కూడా పోలీసులు రికవరీ చేసి, ఆమెకు అప్పగించారు. ఆ మహిళ తన స్కూటర్ ను చూసి కన్నీటిపర్యంతమైంది. తీవ్ర భావోద్వేగాలతో తన స్కూటర్ ను తడిమిచూసుకుంది. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న తన బిడ్డను ప్రతి రోజూ ఆ స్కూటర్ పైనే ఆసుపత్రికి

వివరాలు 2లో..

---

శివాజీ పుట్టిన గడ్డ మీది నుంచి చెబుతున్నా...
## ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రసక్తి లేదు



- నాలుగు తరాలు వచ్చినా ఆర్టికల్ 370ని తిరిగి తెచ్చే ప్రసక్తి లేదని స్పష్టీకరణ
- కశ్మీర్ ఇండియాలో భాగం కాదు అనేలా ఆర్టికల్ 370 ఉందన్న అమిత్ షా
- ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము కశ్మీర్‌లో శాంతి నెలకొందని వ్యాఖ్య

వివరాలు 2లో..

---

## ఆంధ్రా-తెలంగాణ బోర్డర్ లో వర్రా రవీంద్రారెడ్డిని పట్టుకున్న పోలీసులు



- ఇటీవల అదుపులోకి తీసుకుని నోటీసులు ఇచ్చి వదిలేసిన పోలీసులు
- మరో కేసులో అరెస్ట్ చేసేందుకు వెళ్లగా... పరారీ
- మహబూబ్ నగర్ పరిసరాల్లో పోలీసులకు చిక్కిన రవీంద్రారెడ్డి

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రా రెడ్డి ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డాడు. అతడిని నేడు ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, అనితలపై అసభ్యకరంగా పోస్టులు పెట్టినట్టు వర్రా రవీంద్రారెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని 41ఏ నోటీసులు ఇచ్చి వదిలేశారు. అనంతరం, మరో కేసులో అరెస్ట్ చేసేందుకు కడప

వివరాలు 2లో..

---

## అసెంబ్లీకి రాని జగన్‌కు రాజకీయ పార్టీ ఎందుకు? టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి సూటి ప్రశ్న

- ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతంరెడ్డిని ప్రకటించి ఎందుకు వెనక్కి తగ్గారని భూమిరెడ్డి ప్రశ్న
- జగన్ కోరుకునే బ్యాలెట్ పద్ధతిలోనే ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయన్న భూమిరెడ్డి
- ప్రజా సమస్యలు పరిష్కరించలేని జగన్‌కు జీతం దండగన్న టీడీపీ ఎమ్మెల్సీ

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:**ఎన్నికల్లో పాల్గొనని, అసెంబ్లీకి రాని జగన్‌కు రాజకీయ పార్టీ ఎందుకని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతంరెడ్డిని ప్రకటించి ఎందుకు వెనక్కి తగ్గారని జగన్‌ను

---

## మీకంటే ఉన్మాదులు ఎవరైనా ఉన్నారా?

- సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం
- అర్ధరాత్రి అరెస్ట్ చేస్తున్నారని ఆరోపణ
- చంద్రబాబు చేసిన పాపాలకేమీ తక్కువలేదని వ్యాఖ్యలు

వివరాలు 2లో..



---

## ఉచిత ఇసుక కోసం వాగులో దిగి కొట్టుకుపోయిన నలుగురు కుర్రోళ్లు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో కూటమి అధికా రంలోకి రావటానికి కార ణమైన కీలక హామీల్లో ఉచిత ఇసుక పథకం కూడా ఒకటని చెప్పచ్చు.. అయితే, అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక పథకం అమలు కూటమి ప్రభుత్వానికి సవాల్ గా మారింది. ఉచిత ఇసుక పేరుతో ప్రభుత్వం వసూలు చేస్తున్న ట్రాన్స్పోర్ట్ చార్జీలు, హ్యాండ్లింగ్ చార్జీలపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా.. తాజాగా జరిగిన సంఘటన కూటమి ప్రభుత్వానికి తలవంపులు తెచ్చేలా ఉంది.. ఏపీలోని అల్లూరి జిల్లాలో

వివరాలు 2లో..

---

## కేఏ పాల్ కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ



**పెన్ పవర్ డెస్క్:**ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కు సుప్రీం కోర్టు ఇచ్చింది... తిరుమలను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది సుప్రీంకోర్టు. ఈ పిటీషన్ పై శుక్రవారం ( నవంబర్ 8, 2024 ) ఉదయం విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. తిరుమల దేవాలయాల నిర్వహణ పాలకమండలి చేతిలో కాకుండా పూజారుల చేతుల్లో ఉంచాలని పిటిషన్‌లో కేఏ పాల్ కోరారు. కేవలం 744 మంది

వివరాలు 2లో..

---

## ఈ రోజు నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం!

వీడ్కోలు సందర్భంగా సీజేఐ చంద్రచూడ్



- చంద్రచూడ్‌కు ఈరోజే చివరి పనిదినం
- ఘనంగా వీడ్కోలు పలికిన సుప్రీం ధర్మాసనం
- వృత్తిపరంగా తాను సంతృప్తి చెందానన్న చంద్రచూడ్

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**తాను సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం... అయితే తాను వృత్తిపరంగా మాత్రం చాలా సంతృప్తి చెందానని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అన్నారు. ఆయనకు సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ రోజు ఘనంగా వీడ్కోలు పలికింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా చంద్రచూడ్‌కు ఈరోజు చివరి పనిదినం. ఆయన నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు.సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా

---

## యాక్టివ్ సీఎం కేటీఆర్.. రేవంత్, కేటీఆర్ కాంప్రమైజ్ అయ్యిండ్రు



**పెన్ పవర్ డెస్క్:** కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ యాక్టివ్ సీఎం అని, రేవంత్ రెడ్డి, కేటీఆర్ రాష్ట్రంలో కాంప్రమైజ్ పాలిటిక్స్ నడుపుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అందుకే మొన్న జన్వాడ కేసును వదిలేశారని ఆరోపించారు. కేటీఆర్ ను రేవంత్ సర్కారు అరెస్టు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో కూడా లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ బావమర్ది మీద కేసైతే ఎమ్మెల్యేలంతా వెళ్లారని, ఆ పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని అన్నారు. కేటీఆర్‌కు అహంకార ధోరణి తగ్గలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్ కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీలో ఉంటారో.. లేదో తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచుల పొట్టగొట్టి.. ఇప్పుడు వాళ్ల పక్షానే ఆందోళనకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ వాళ్లను ఉద్యమాలకు పిలిస్తే నష్టపోతామని ఆందోళనకారులు కూడా ఆలోచించాలని అన్నారు. కేటీఆర్ అహంకారి అని,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కులగణనపై కాంగ్రెస్ ఆశలు

దేశ రాజకీయాలు కుల, మతం మధ్య నలిగిపోతున్నాయి. బీజేపీ చేస్తున్న హిందూత్వ రాజకీయాలకు కులం ద్వారానే కౌంటర్ ఇస్తేనే వర్కవుట్ అవుతుందన్న నిర్ణయానికి వచ్చిన రాహుల్ గాంధీ తమ పార్టీ సింగిల్ ఎజెండాగా కులగణనను తీసుకుని దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కులగణనను ప్రతిష్టాత్మకంగా చేయిస్తున్నారు. తెలంగాణలో కులగణన ప్రారంభించే ముందు వచ్చి ఆయన ఇచ్చిన సందేశం ఈ విషయాన్ని క్లియర్ చేస్తోంది. కులగణన చేసి రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తామని ఆయన చెప్పడం ఈ వ్యూహంలో భాగం అనుకోవచ్చు. స్వతంత్ర భారతావనిలో జరిగిన ఏ ఎన్నికలను చూసుకున్నా రాజకీయ పార్టీల రాజకీయం, ఎన్నికల వ్యూహాలు మొత్తం కులం ప్రకారమే ఉంటాయి. స్వాతంత్రం వచ్చిన మొదట్లో కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల నుంచి మద్దతు ఉండేది.రాను రాను కాంగ్రెస్ కేవలం ముస్లింలు, దళితల మద్దతునే నిలబెట్టుకోగలిగింది. నిజానికి చాలా రాష్ట్రాల్లో ఈ వర్గాలు కూడా వేరే పార్టీల వైపు వెళ్లిపోయాయి. యూపీ వంటి రాష్ట్రాల్లో అసలు కాంగ్రెస్ కు ఓటు బ్యాంక్ లేకుండా పోయింది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ కనీసం వంద లోక్ సభ సీట్లు గెల్చుకోవడమే ఓ పెద్ద సవాల్ గా మారింది. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా తమ పార్టీని వదిలేసిన కులాలను ఆకట్టుకోవడానికి ఇప్పుడుకొత్తగా ప్రయత్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి అస్త్రమే కులగణన. దేశంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. రిజర్వేషన్లపై యాభై శాతం పరిమితి ఉంది. అందుకే చాలా రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించి చేతులు దులిపేసుకుంటున్నాయి. ఇదే అంశాన్ని పట్టుకున్న రాహుల్ గాంధీ ..తాము అధికారంలోకి వస్తే పార్లమెంట్ చట్టం ద్వారా రిజర్వేషన్ల పరిమితి ఎత్తేసి కులగణన చేపట్టి అందిరకీ అవకాశాలు కల్పిస్తామని అంటోంది. రాహుల్ గాంధీ ఈ వాదనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కులాల పరంగా అందరికీ అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం కింది కులాలకు రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడుతున్న కులగణన అంటే అది కేవలం కులాల లెక్కలు కాదు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారని...దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా అని రాహుల్ ప్రశ్నించారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రశ్నలు తయారు చేయాలని రాహుల్ సూచించారు. కులగణన చేసినంత మాత్రాన సరిపోదు. వివిధ కులాల మధ్య సంపద పంపిణీ ఎలా ఉందో అధ్యయనం చేయాలి. అదేవిధంగా బ్యూరోక్రసీ, జ్యుడిషియరీ, మీడియాలో ఓబీసీలు, దళితులు, కార్మికుల భాగస్వామ్యం ఎంతుందో కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన జరుపుతుందని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తుందని స్పష్టంచేశారు బీసీ వర్గాలను ప్రధానంగా ఆయన టార్గెట్ చేసుకున్నారు. ప్రతి వర్గం తమ జనాభాఎక్కువ ఉందని తమకు ఇంకా ఎక్కువ అవకాశాలు రావాల్సి ఉందని అనుకుంటూ ఉంటారు. ఖచ్చితంగా రాహుల్ అదే పాయింట్ ను పట్టుకున్నారు. తెలంగాణ కులగణనలో వచ్చే ఫలితాలతో అధికారికంగా రిజర్వేషన్లు కల్పించలేకపోవచ్చు కానీ అనధికారికంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించి తాము చిత్తశుద్ధితో ఉన్నామని నిరూపించి.. దేశవ్యాప్తంగా ఈ మోడల్ చూపించాలని అనుకుంటున్నారు. మరో వైపు తెలంగాణలో గత 5 ఏళ్లలో రుణాలు తీసుకుని ఉంటే.. ఏ అవసరం కోసం తీసుకున్నారు.. ఎక్కడి నుంచి తీసుకున్నారు..? వంటి వివరాలు పార్ట్-2లో పొందుపరిచారు. కుటుంబ సభ్యులందరి మొత్తం స్థిర, చరాస్తులతో ఇంటికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తారు. వ్యవసాయ భూములు ఉంటే.. ధరణి పాస్‌బుక్ నంబర్‌తో పాటు భూమి రకం, నీటిపారుదల వనరు, కౌలు సాగుభూమి తదితర వివరాలను సేకరిస్తారు. చివరగా ఎన్యుమరేటర్‌కు అందించిన సమాచారం నిజమని ప్రకటిస్తూ కుటుంబ యజమాని సంతకం చేయాల్సి ఉంటుంది.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చింది..కాంగ్రెస్ పార్టీ. కులగణన చేస్తామంటూ తన మేనిఫెస్టోలో కూడా ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో తీర్మానం చేయడమే గాక, కులగణనకు 150 కోట్లరూపాయలు కేటాయిస్తూ జీవోకూడా జారీ చేసింది రేవంత్ సర్కారు.ఈ సర్వేతో పెనుమార్పులొస్తాయని ప్రభుత్వం చెబుతుంటే..విపక్షాలు మాత్రం పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వే ఎలా సాగబోతోంది? చివరికేం తేలబోతోంది? అన్నది పక్కన పెడితే సర్వే నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాక ఆసక్తికరంగా మారింది.మొత్తంగా కులంతో బలపడాలని కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ప్రజలు ఎంత వరకూ నమ్ముతారో మరి !

# మీకంటే ఉన్మాదులు ఎవరైనా ఉన్నారా?

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందంటూ ఆ పార్టీ మహిళా నేత లక్ష్మీపార్వతి ధ్వజమెత్తారు. సోషల్ మీడియా కార్యకర్తలను అర్ధరాత్రి అరెస్ట్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. చంద్రబాబు చేసిన పాపాలకేమీ తక్కువలేదని, అలాంటి వ్యక్తి ఇవాళ వైసీపీని ఉన్మాదుల కర్మాగారం అంటున్నాడని లక్ష్మీపార్వతి తెలిపారు.

"మీకంటే ఉన్మాదులు ఎవరైనా ఉన్నారా? ఒక్కసారి 1993 నుంచి చూసుకుందాం... ఆ రోజు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి నన్ను బూచిగా చూపారు. లక్ష్మీపార్వతి ఓ రాజ్యాంగేతర శక్తి అని ప్రచారం చేశారు. లక్ష్మీపార్వతి కారణంగానే ప్రభుత్వాన్ని మేం స్వాధీనం చేసుకున్నామని మొత్తం నామీదే నిందలు మోపారు.

ఆ రోజున 75 ఏళ్ల వయసులో ఎన్టీఆర్ ను ఎంతో క్షోభకు గురిచేసి, ఆయనను పరలోకానికి పంపించావు. మీకు తోడు ఈనాడు పత్రిక. పిచ్చి పరాకాష్ఠకు చేరిందో, అంతకుమించిన స్థాయికి చేరిందో కానీ... అప్పటినుంచి సమాజాన్ని తప్పుదోవ పట్టించాలని మీరిద్దరూ ఆడుతున్న నాటకాన్ని, మీ దుర్మార్గమైన చర్యలను ఎప్పటికప్పుడు అడ్డుకోవడానికి ఎవరో ఒకరం వస్తూనే ఉన్నాం. అయినప్పటికీ మీలో మార్పేమీ లేదు. ఈ ప్రపంచంలో ఎవరైనా మారతారేమో కానీ... చంద్రబాబు, ఈనాడు వంటి పనికిమాలినవాళ్లు ఎప్పటికీ మారరు. ఈనాడును చెత్తబుట్టలో వేయాలని ఎన్టీఆర్ ఎప్పుడో చెప్పారు. అలాంటి, చెత్తబుట్టలో వేయాల్సిన పేపర్ ను అడ్డుపెట్టుకుని ఈ రోజు మీరు ఆడుతున్న నాటకాలు స్పష్టంగా తెలుస్తూనే ఉంది. ఇప్పుడు రామోజీ లేకపోయినా ఆయన కొడుకు తయారయ్యాడు. జగన్ ప్రభుత్వంలో మార్గదర్శిపై కేసు వేస్తే, ఈ ప్రభుత్వం దాన్ని వెనక్కి తీసుకుంది. ఈ కేసులో మేం పాలుపంచుకోవడంలేదని చెప్పింది.

ఆ రోజు ఎన్టీఆర్ గారు, నేను ఎంతో కష్టపడి అధికారాన్ని సాధించుకున్నాం. సోషల్ మీడియా లేని ఆ రోజుల్లో కూడా పేపర్లో నీచమైన రాతలు రాయించారు. ఇంతకంటే ఉన్మాద చర్య ఇంకొకటి ఉంటుందా? ఇవన్నీ మేం అంటున్న మాటలు కాదు... చంద్రబాబు నాకంటే పెద్ద నటుడు అని, అతడికి రామోజీ తోడయ్యాడు... ఇద్దరూ కలిసి ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్నారు అని ఆ రోజున ఎన్టీఆర్ కూడా అన్నారు. ఎన్టీఆర్ గారు నిన్ను తిట్టని తిట్టు లేదు. ఆడియోలు, వీడియోలతోనూ తిట్టారు. దాన్ని బట్టే నువ్వెలాంటి వాడివో అర్థమవుతుంది" అంటూ లక్ష్మీపార్వతి సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు.

# శివాజీ పుట్టిన గడ్డ మీది నుంచి చెబుతున్నా... ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రసక్తి లేదు

**పెన్ పవర్ డెస్క్:**జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించే ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రసక్తి లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తేల్చి చెప్పారు. ఆర్టికల్ 370 అంశంపై జమ్ము కశ్మీర్ అసెంబ్లీలో ఈరోజు అధికార ఎన్సీ, ప్రతిపక్ష బీజేపీ మధ్య తోపులాట జరిగింది. ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలంటూ నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం గందరగోళం మధ్యే అసెంబ్లీలో ఆమోదించింది. ఈ నేపథ్యంలో అమిత్ షా స్పందించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఉన్న అమిత్ షా మాట్లాడుతూ... నేను శివాజీ పుట్టిన మహారాష్ట్ర గడ్డమీది నుంచి చెబుతున్నాను... నాలుగు తరాలు వచ్చినా ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువచ్చే ప్రసక్తి లేదన్నారు. కశ్మీర్ ఇండియాలో భాగం కాదు అనేలా ఆర్టికల్ 370 ఉందని మండిపడ్డారు.ఆర్టికల్ 370 రద్దు తమ ప్రభుత్వ ఘనవిజయం అని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 రద్దు జమ్ము కశ్మీర్

అభివృద్ధికి దోహదపడిందన్నారు. అలాగే ఇతర రాష్ట్రాలతో సంబంధాలు మెరుగుపడటానికి దారి తీసిందన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము కశ్మీర్‌లో శాంతి నెలకొందన్నారు. వేర్పాటువాద పార్టీలతో కాంగ్రెస్ పార్టీ జత కట్టడంపై ఆయన నిప్పులు చెరిగారు.

# స్కూటర్ ఎంత ముఖ్యమో ఆమె పరిస్థితి చూస్తే అర్థమవుతోంది

- మొదటి పేజీ తరువాయి

తీసుకెళ్లేది. ఆ విధంగా ఆ స్కూటర్ ఆమె కుటుంబానికి ఎంతో అవసరం అని ఏపీ పోలీసులు వీడియో పోస్టు చేశారు. ఈ వీడియోపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఆ తల్లికి ఆ స్కూటర్ ఎంత అవసరమో తెలిశాక తన హృదయం చలించిపోయిందని పేర్కొన్నారు. "తలసేమియా జబ్బుతో బాధపడే తన కుమార్తెను ప్రతి రోజూ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఉపయోగపడే ఆ స్కూటర్ చోరీకి గురికావడంతో నీలి అలివేణి అనే ఆ మహిళ తీవ్ర వేదనకు గురైంది. పోలీసులు రికవరీ చేసిన తన స్కూటర్ ను చూశాక మహిళ ప్రదర్శించిన భావోద్వేగాలను చూస్తే, ఆ స్కూటర్ ఆమెకు ఎంత ముఖ్యమైనదో అర్థమవుతోంది.ఇలాంటి అవసరాల కోసం, ఉపాధి కోసం ఉపయోగపడే బైకులు, స్కూటర్లు చోరీకి గురైనప్పుడు ఆయా కుటుంబాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి.

అయితే, గత మూడు నెలల్లో పోలీసులు 251 ద్విచక్రవాహనాలను రికవరీ చేసి, 25 మందిని అరెస్ట్ చేశారు. పోలీసులు లేటెస్ట్ టెక్నాలజీని వినియోగించి, ఇలాంటి కేసులను విజయవంతంగా ఛేదిస్తున్నారు. తద్వారా బాధిత కుటుంబాలకు ఊరట కలిగిస్తున్నారు. ఈ సందర్భంగా నేను ఏలూరు పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# కేఏ పాల్ కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- మొదటి పేజీ తరువాయి

కేథలిక్‌లు ఉన్న వాటికన్ సిటీని ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారని.. లక్షలాది మంది భక్తులకు ప్రాధాన్యత ఉన్న తిరుమలను కూడా ప్రత్యేక ప్రాంతంగా ప్రకటించాలని కోరారు కేఏ పాల్.దేశంలో ఎన్నో దేవాలయాలు ఉన్నాయని.. అన్నిటికీ ప్రత్యేక హోదా కల్పించలేమని అభిప్రాయపడిన సుప్రీంకోర్టు కేఏ పాల్ పిటిషన్ ను డిస్మిస్ చేస్తూ తీర్పునిచ్చింది. ఈ క్రమంలో సుప్రీం తీర్పుపై స్పందించిన కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన పిటిషన్ విచారించినందుకు ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తన పిటిషన్ కి కేవలం 5 నిముషాల సమయం మాత్రమే ఇచ్చారని...కోట్లాది మంది హిందువుల కు సంబంధించిన అంశానికి సమయం ఇవ్వలేదని అన్నారు.

%బాశ్రీంశీ =ముం% : పుట్టిన రోజు వేళ యాదగిరి గుట్టలో సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు

మతపరమైన స్వేచ్ఛకు తిరుమలలో విఘాతం కలుగుతుందని.. హిందు ఆలయాలను హిందు అర్చకులు పూజరులే నిర్వహించుకోవాలని అన్నారు. ముస్లింలు, క్రిస్టియన్ లు వారి మసీదులు,చర్చిలను వారే నిర్వహించుకుంటున్నారని అన్నారు. తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతం చేసే అంశంపై మరోసారిసుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తానని వెల్లడించారు పాల్.

లడ్డు కల్తీ వ్యవహారం పై దర్యాప్తుకు 3 లేదా 6 నెలల కాలపరిమితి విధించేలా ఆదేశాలివ్వాలని, తిరుమలలో హిందు క్రిస్టియన్ గొడవలు జరగకుండా ఉండాలంటే తిరుమల ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని డిమాండ్ చేశారు పాల్. తిరుమల వ్యవహారం పై పోరాటం కొనసాగుతుందని అన్నారు కేఏ పాల్.

# చెరువు కబ్జా నోటీసుల వెనక రాజకీయం.. మండిపడ్డ కేతిరెడ్డి

- మొదటి పేజీ తరువాయి

ఉన్నట్లు తెలిపారు. నీటి పారుదల శాఖ పంపిన నోటీసుల వెనక రాజకీయ కోణం ఉందని ఆరోపించారు. ఈ భూములకు సంబంధించిన అంశంపై హైకోర్టులో కేసు విచారణ జరుగుతోందని గుర్తుచేశారు. ఓవైపు కోర్టులో విచారణ జరుగుతుంటే అధికారులు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. దీనిపై కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు కేతిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నాటి నుంచి అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అధికారులు ఇలా చేస్తున్నారని చెప్పారు.

**నోటీసులు ఎందుకు పంపారంటే..**

శ్రీసత్యసాయి జిల్లాలోని చిక్కవడియార్ చెరువును కేతిరెడ్డి కుటుంబం ఆక్రమించిందని అధికారులు ఆరోపించారు. చెరువుకు సమీపంలో కొంత భూమి కొని దానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించారని పేర్కొన్నారు. ఈ భూములు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడి భార్య గాలి వసుమతి పేరుతో ఉన్నాయని చెప్పారు. దీంతో ఆక్రమించిన భూమిని ఏడు రోజుల్లోగా ఖాళీ చేయాలని, లేదంటే అక్కడున్న నిర్మాణాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అధికారులు నోటీసులు జారీ చేశారు.

# ఉచిత ఇసుక కోసం వాగులో దిగి కొట్టుకుపోయిన నలుగురు కుర్రోళ్లు

- మొదటి పేజీ తరువాయి

దారుణం జరిగింది.. జిల్లాలోని తిమ్మాపురంలో ఉచిత ఇసుక కోసం వాగులోకి దిగి నలుగురు యువకులు గల్లంతయ్యారు.శుక్రవారం ( నవంబర్ 8, 2024 ) చోటు చేసుకుంది ఈ ఘటన. ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఏలేశ్వరం మండలంలోని తూర్పు లక్ష్మీపురానికి చెందిన నలుగురు యువకులు ఉచిత ఇసుక కోసం తిమ్మాపురంలోని వాగులో దిగి గల్లంతయ్యారు.

స్థానికుల ఫిర్యాదుతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.గాలింపు క్లిష్టంగా మారటంతో ఎండీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు పోలీసులు.

# ఈ రోజు నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం!

- మొదటి పేజీ తరువాయి

నియమితులైన విషయం తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ గతంలోనే వెల్లడించారు. 2025 మే 13 వరకు సంజీవ్ ఖన్నా సీజేఐగా కొనసాగుతారు.

# యాక్టివ్ సీఎం కేటీఆర్.. రేవంత్, కేటీఆర్ కాంప్రమైజ్ అయ్యిండ్రు

- మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీని ఏకవచనంతో పిలుస్తున్నారని అన్నారు. డబ్బుతోనే అహం తలకెక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని తన సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ గత చరిత్ర, వాళ్ల నాన్న చేసిన వ్యాపారం అందరికీ తెలుసునని అన్నారు. ఆయనకు ఆయనే మలేషియా పారిపోయాడని కేటీఆర్ ప్రచారం చేసుకున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ లో క్రెడిబిలిటీ ఉన్న లీడర్ హరీశ్ రావు అని, ఆయన బీజేపీలో చేరుతానంటే తానొక్కడినే నిర్ణయం తీసుకోలేదనని, పార్టీ సమిష్టిగా చర్చించి డెసిషన్ తీసుకుంటుందని అన్నారు. తమది ఏక్ నిరంజన్ పార్టీ కాదని అన్నారు. తన బిడ్డ పెండ్లికి వెళ్లకుండా బీఆర్ఎస్ సర్కారు అడ్డుకున్న సందర్భాన్ని సీఎం రేవంత్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. జైలుకు పంపిన వారితో కాంప్రమైజ్ అవుతారా..? అని ప్రశ్నించారు.


# యాక్టివ్ సీఎం కేటీఆర్.. రేవంత్, కేటీఆర్ కాంప్రమైజ్ అయ్యిండ్రు

- మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీని ఏకవచనంతో పిలుస్తున్నారని అన్నారు. డబ్బుతోనే అహం తలకెక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని తన సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ గత చరిత్ర, వాళ్ల నాన్న చేసిన వ్యాపారం అందరికీ తెలుసునని అన్నారు. ఆయనకు ఆయనే మలేషియా పారిపోయాడని కేటీఆర్ ప్రచారం చేసుకున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ లో క్రెడిబిలిటీ ఉన్న లీడర్ హరీశ్ రావు అని, ఆయన బీజేపీలో చేరుతానంటే తానొక్కడినే నిర్ణయం తీసుకోలేదనని, పార్టీ సమిష్టిగా చర్చించి డెసిషన్ తీసుకుంటుందని అన్నారు. తమది ఏక్ నిరంజన్ పార్టీ కాదని అన్నారు. తన బిడ్డ పెండ్లికి వెళ్లకుండా బీఆర్ఎస్ సర్కారు అడ్డుకున్న సందర్భాన్ని సీఎం రేవంత్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. జైలుకు పంపిన వారితో కాంప్రమైజ్ అవుతారా..? అని ప్రశ్నించారు.


# అసెంబ్లీకి రాని జగన్‌కు రాజకీయ పార్టీ ఎందుకు? టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి సూటి ప్రశ్న

- మొదటి పేజీ తరువాయి

నిలదీశారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తున్న ఆయన.. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎందుకు దూరంగా ఉంటున్నారని దుయ్యబట్టారు. పులివెందులలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించలేని జగన్‌కు జీతమెందుకని భూమిరెడ్డి ప్రశ్నించారు. జగన్ వెంటనే తన పదవికి రాజీనామా చేస్తే పులివెందులకు మరో ఎమ్మెల్యే వస్తారని అన్నారు. జగన్ అసెంబ్లీకి రాకుండా పారిపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల్లో అక్రమాలు ఎలా చేయాలో జగన్‌కు తెలిసినట్టు మరెవరికీ తెలియదని అన్నారు.

# ఆంధ్రా-తెలంగాణ బోర్డర్ లో వర్రా రవీంద్రారెడ్డిని పట్టుకున్న పోలీసులు

- మొదటి పేజీ తరువాయి

పోలీసులు అతడి ఇంటికి వెళ్లగా... అప్పటికే పరారైనట్టు గుర్తించారు. దాంతో, గత కొన్నిరోజులుగా వర్రా రవీంద్రారెడ్డి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ఇవాళ మహబూబ్ నగర్ పరిసర ప్రాంతాల్లో రవీంద్రారెడ్డి పోలీసులకు చిక్కాడు. వర్రా రవీంద్రారెడ్డి గతంలో విజయమ్మ, షర్మిలపైనా అసభ్యకర పోస్టులు పెట్టినట్టు తెలుస్తోంది. కడప, రాజంపేట, మంగళగిరి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

## ఎసిబి వలలో విఆర్వో లక్ష్మణరావు



**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 08)** :అనకాపల్లిజిల్లా, మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు నిర్వహించింది. మండలంలో విఆర్ఓ గా పనిచేస్తున్న లక్ష్మణరావు 15000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఓ రైతు ఫిర్యాదు మేరకు దాడి నిర్వహించినట్లు ఏసిబి డిఎస్పి రమ్య తెలిపారు. భీమబోయినపాలెంలో 7 ఎకరాల పొలం తన తండ్రి పేరు నుంచి, తన కుటుంబ సభ్యుల పేరుపై మ్యుటేషన్ చేసేందుకు లంచం డిమాండ్ చేశారని డి.ఎస్.పి అన్నారు. రైతు ఫిర్యాదు మేరకు లక్ష్మణరావును వలపన్ని పట్టుకున్నామన్నారు. డబ్బులు తీసుకున్న లక్ష్మణరావు తన బావమరిదికి ఇవ్వడం జరిగిందని, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని, అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# రక్షణకోసమే ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ యాక్ట్






● జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, ఎల్.కోట విజయన గరం, నవంబరు 08 :** వివక్షత,వేధింపుల నుంచి రక్షణ పొందేందుకే ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఈ చట్టంపై సంపూర్ణ అవగాహన చేసుకొని, దానిని సద్వి ని యోగం చేసుకోవాలని ఆయన పిలుపుని %శ్రీ%చ్చా రు. ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధనా విభాగం (ఎపిసిఐడి), విశాఖపట్నం ప్రాంతీయ కార్యాల యం ఆధ్వర్యంలో లక్కవరపుకోటలో, ఎస్.సి ఎస్.టి అత్యాచార నిరోధక చట్టం-1989పై అవగాహనా సదస్సును శుక్రవారం నిర్వహిం చారు.ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ,ఈ చట్టం పై విస్తృతంగా అవగాహన కల్గించాల్సిన అవస రం ఉందన్నారు. సుమారు 35 ఏళ్ల క్రితం ఈ చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ, దీనిపై చాలా మందికి ఇప్పటికీ అవగాహన లేదని చెప్పారు. ఎస్సి, ఎస్టిల సంరక్షణ కోసం చేసిన ఈ చట్టం వల్ల ఎంతోమందికి ప్రయోజనం చేకూరిందని, వారి హక్కులు పరిరక్షించబడ్డాయని చెప్పారు. కొన్ని ఇతర చట్టాల మాదిరిగానే అప్పడప్పుడూ ఈ చట్టాన్ని కూడా దుర్వినియోగం చేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఇప్పటికీ పలు చోట్ల అసమానతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కులాన్ని వ్యతిరేకించలేదని, కులతత్వాన్ని మాత్రమే ఆయన వ్యతిరేకించారని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ఎస్సి, ఎస్టిల రక్షణ కోసం రూపొందించిన ఈ చట్టంపై ఉన్న అపోహలను తొలగించాలని, దీనిని సక్రమంగా వినియోగిం చుకొనేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ, కుల వివక్షత, అంటరానితనం తదితర సామా జిక దురాగతాలను రూపుమా పేందుకు ఎస్సి ఎస్టి అట్రాసిటీ చట్టాన్ని రూపొందించడం జరిగిందని చెప్పారు. కులం ఆధారంగా ఎవరినీ చిన్నచూపు చూడకూడద న్నది, వేధింపులకు గురి చేయకూడదన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కుల వివక్షత అన్నది హీనమైన నేరమని, వివక్షతను చూపిస్తే ఈ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అట్రాసిటీ చట్టం అమలును ప్రతీ మూడు నెలలకోసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ ద్వారా, ప్రతీనెలా మండల స్థాయి కమిటీల ద్వారా పర్యవేక్షిం చడం జరుగుతోందని ఎస్పి చెప్పారు.సి.ఐ.డి విశాఖ ప్రాంతీయ కార్యాల యం అదనపు ఎస్పి డాక్టర్ జి.ప్రేమ్ కాజల్ మాట్లాడుతూ, సదస్సు నిర్వహణ వెనుక మఖ్య ఉద్దేశ్యాన్ని వివరించా రు. ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టంపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో వివిధ చోట్ల ఎపిసిఐడి ఆధ్వర్యంలో సదస్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ పరిధిలో మొదటి సదస్సును అనకాపల్లిలో నిర్వహిం చామని, రెండో సదస్సును ఎల్.కో టలో ఏర్పా టు చేశామని తెలిపారు.ఈ చట్టా న్ని వివరిస్తూ తమ విభాగం ప్రత్యేకంగా ప్రచురిం చిన పుస్తకాలను కూడా పంపిణీ చేస్తున్నామని ఆమె తెలిపారు సదస్సులో ముందుగా బాబాసా హెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పిం చారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశా ఖ డిప్యూటీ డైరెక్టర్ బి.రామానందం, సీనియర్ ఎపిపి కె.కేశవరావు, కొత్తవలస బార్ అసోసి యేషన్ అధ్యక్షులు డివిఆర్ దేవి, ఎస్సిఎస్టి సెల్ డిఎస్పి ఎం.వీరకుమార్, తాసిల్దార్ ప్రసాద రావు, సిఐడి నుంచి ఎంఎన్ భూపాల్ తదితర అధికారులు, పలువురు ఇన్స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.






## ఇరుకు రోడ్లలో ఆర్టీసీ బస్సులు అవస్థలు

### ధారకొండ- సపర్ల ఘాట్ రోడ్ లో ప్రయాణికుల అవస్థలు

**గూడెం కొత్త వీధి పెన్ పవర్ నవంబర్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గూడెం కొత్త వీధి నుంచి సీలేరు వెళ్లే ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సులు రెండు ఒకేసారి తప్పుకోవాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తుంది. సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు కొండ చరియాలు విరిగిపడి ప్రధాన రహదారి పూర్తిగా శిథిలా వ్యవస్థకు చేరటంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనాల చోదకులకు ప్రయాస తప్పటం లేదు. ఈ మార్గంలో విశాఖపట్నం నర్సీపట్నం పాడేరు ఆర్టీసీ డిపోల నుండి సీలేరు,భద్రాచలం,డొంకరాయి ప్రాంతాలకు బస్సులు నడుపుతున్నారు. ఈ బస్సులు మార్గమధ్యంలో పరస్పరం ఎదురుపడినప్పుడు రెండు బస్సులు ఒకేసారి తప్పించుకోవాలంటే చాలా కష్టమైపోతుంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు వారి వారి గమ్యస్థానాలకు చేరుకోవాలంటే అనుకున్న సమయానికంటే అధిక సమయం కేటాయించాల్సి వస్తుంది. ముఖ్యంగా ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. సకాలంలో విధులకు చేరటానికి సమయం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఈ మార్గాలలో అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికి తరలించాలన్న చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది.గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఈ రహదారి నిర్మాణానికి సుమారు 46 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ప్రకటించారు అయితే. ఈ నిధులతో వీలైనంత వేగవంతంగా రోడ్డు నిర్మాణాలు చేపట్టి ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తొలగించాలని, దారకొండ సీలేరు సఫర్ల ప్రాంత ప్రజలు ఉద్యోగులు కోరుతున్నారు.





## వివోఎలా దీక్షకు సంఘీభావం తెలిపిన ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్.



జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువెళ్తామని హామీ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 08.**
వివోఎ ల మూడు సంవత్సరాల కాల పరిమితి రద్దు చేయాలని బకాయి పడ్డ 6 నెలల వేతనాలు చెల్లించాలని, కూటమి ప్రభుత్వం వేధింపులు ఆపాలని మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో దీక్ష శిబిరంలో మూడవ రోజు ముగింపు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిఐటియు కార్యదర్శి శంకర్రావు మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 26వేల వేతనాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడవరోజు దీక్ష శిబిరానికి అరకు ఎంపీ తనుజరాని, ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం, జిల్లా చైర్మన్ అరబీరు సుభద్రలు, వారికి మద్దతు తెలుపుతూ మీ న్యాయమైన సమస్యలను పరిష్కరించే విధంగా అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న వివోఎ ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నేతలు, లక్ష్మీపురం సర్పంచ్ కే త్రినాథ్, మండల సిపిఎం పార్టీ ఉపాధ్యక్షుడు,పి భీమరాజు, గిరిజన సంఘం నేత, గాసిరందొర, వీవోఎ లు శివ జ్యోతి, రాజారావు మన్మధరావు లతో పాటు వివిధ పంచాయతీల వీవోఏలు పాల్గొన్నారు.

# 3 వ రోజు వెలుగు వివో ఏ లు యొక్క నిరవధిక సమ్మె...!




**కొయ్యూరు పెన్ పవర్ నవంబర్ 8:** 8నెలలు జీతాలు లేక కొయ్యూరు మండల కేంద్రంలో మండలం లోని వివోఏలు ప్రతి దుకాణానికి వెళ్లి బిక్షాటన చేయటం జరిగింది. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం మా సాధారణమైన సమస్యలు పై ద్రుష్టి పెట్టి పరిస్కారం దిశగా చూడాలి, లేకుంటే మరల భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాకు సిద్ధం అవ్వటం జరుగుతుంది. అని కొయ్యురు మండలం వెలుగు యూనియన్ అధ్యక్షులు కాళ్ళ మల్లేష్ డిమాండ్ చేశారు. అనంతరం వెలుగు కార్యాలయ నుండి వివో ఏలు యూనియన్ నేతలు ర్యాలీగా వెళ్లి మా న్యాయమైన కోరికలు తీర్చాలంటూ ఫ్లెక్సీ కార్డులతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో సెక్రటరీ సర్ల. శోభన్, శాంతకుమారి, చంటిబాబు, పుష్ప, రమణబాబు, భవాని తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సోవం ర్యాలీ

- కింగ్ జార్జి సూపరింటెండెంట్ డా.పి.శివానంద,




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవం బర్ 08 :** క్యాన్సర్ వ్యాధి నివారణ దిశగా ప్రజల్లో అవగా హన పెంచాలని ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సోవం సందర్భంగా ర్యాలీని శుక్రవారం కింగ్ జార్జి సూపరింటెండెంట్ డా.పి.శివానంద, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా,జి. బుచ్చిరా జు నిర్వహించారు.ఈ ర్యాలీ లో మాట్లాడుతూ క్యాన్సర్ నివారణ మరియు ముందస్తు గుర్తింపు గురించి 6 బ్యాచుల్లో ఫీల్డ్ స్టాప్ కు శిక్షణ ఇప్పిం చామని మరియు ఆ స్క్రీనింగ్ లో క్యాన్సర్ లక్షణాల గల రోగుల కు తదుపరి నిర్ధారణ పరీక్షలు జరిపించుటకు కింగ్ జార్జి ఆసుపత్రి నందు ప్రివెంటివ్ అంకాలజి ఓ.పి. విభాగాన్ని కె.జి.హెచ్, సి.యస్.ఆర్. బ్లాకు నందు ఓ.పి. నంబరు 40 నందు ప్రతీ మంగళవారం మరియు గురువారం ఓ.పి. ని నిర్వహించెదరు. ఈ ఓ.పి. విభాగాన్ని నవంబర్ 12 వ తేదిని ప్రారంభించు చున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.పి.శివానంద ,ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సి పాల్ డా.జి.బుచ్చిరాజు, కె.జి.హెచ్ ప్రివెంటివ్ అంకాలజీ నోడల్ ఆఫీసర్ డా.కె. సాయి సుష్మా, మెడికల్ అంకాలజీ విభాగాధిపతి డా, కె. శిల్ప, రెడియోషిన్ అంకాలజీ విభాగాధిపతి డా,పాం దురంగ కుమారి, సర్జికల్ అంకాలజీ విభాగాధిప తి డా,గురురాఘవేంద్ర నాయక్, కె.జి.హెచ్ నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్- 1 పద్మావతి మరియు నర్సింగ్ విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలపై పోస్టులు పెడితే తాట తీస్తాం

- వై.సీ.పీ ఇక చరిత్ర పుటలకే పరిమితం
- ఒకప్పుడు ఆ పార్టీ ఉండేదని భవిష్యత్ లో చెప్పుకుంటారు
- నియోజవర్గ ఇంచార్జీలు కూడా దొరకని దుస్థితి లో ఉంది
- భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమిలి, పెన్ పవర్, నవంబర్ 08 :** వై.సీ.పీ మునిగిపోయిన నావ అని, తొందర్లోనే చరిత్ర పుటల్లో కలిసిపోతుందని భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఒకప్పుడు వై.సీ.పీ. అనే రాజకీయ పార్టీ ఒకటి ఉండేది. ఒకసారి అధికారంలోకి వచ్చి తర్వాత అంతర్ధానమైపోయిందని భవిష్యత్ తరాలు చెప్పుకుంటాయని తెలిపారు.శుక్రవారం మధు రవాడ జోనల్ ఆఫీస్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వై.సీ.పీ.కి ఎక్స్ పైరీ డేట్ అయిపో యిందని చెప్పారు. మళ్లీ అధికారంలోకి వస్తామ ని పగటి కలలు కంటున్న జగన్మోహన్ రెడ్డికి 175 నియోజకవర్గాల్లో కనీసం సమన్వయక ర్తలు దొరకని దుస్థితి నెలకొందని ఎద్దేవా చేశా రు. వైసీపీ ముఖ్య నేతలు సైతం వేరే పార్టీల్లోకి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉండగా రోడ్లపై పరదాలు కట్టుకుని కొంచెం దూరానికే హెలికాప్టర్ లో ప్రయాణించడం ద్వారా అహంకార ధోరణి ప్రదర్శించుకున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి మంత్రులు,ఎమ్మెల్యే లకు అపాయింట్మెంట్ ఇచ్చేవారు కాదని, ఇప్పు డు పది మంది కలిస్తే చాలనుకునే దయనీయ పరిస్థితిలో ఉన్నారన్నారు. కూటమి నేతల మధ్య అంతరం పెరగాలని గోతి కాడ నక్కల్లా ఎదురుతెన్నులు చూస్తున్న వైసీపీ నాయకుల ఆశలు ఎన్నటికీ నెరవేరవని చెప్పారు. అగ్రనా యకత్వం మధ్య మైత్రి బంధం ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యం, మానవత్వం, మంచితనం గురించి జగన్ చెబుతుంటే దెయ్యా లు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందని తెలిపారు. 23 సభ్యులున్న టీ.డీ.పీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్ష హోదా కూడా దక్కదని సీ.ఎం.గా గత అసెంబ్లీలో అహంకారం తో మాట్లాడిన జగన్ 11 సభ్యులతోనే ప్రతిపక్ష హోదా గురించి వెంపర్లాడటం ఆయన దిగజారు డుతనానికి నిదర్శనమని విమర్శిస్తూ జగన్ పాత వీడియోను ప్రదర్శించారు. ప్రతిపక్ష హోదా లేనందున అసెంబ్లీకి వచ్చినా మైకు ఇవ్వరు కాబట్టి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానని చెప్పడం హాస్యాస్పదమని చెప్పారు.అధికారం పోయాక శుద్ధ పూస కబుర్లా సోషల్ మీడియా లో ఫార్వర్డ్ పోస్టులను చేసిన వారిని సైతం టార్గెట్ చేసి పోలీసు వేధింపులకు గురి చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు శుద్ధ పూస కబుర్లు చెబుతున్నారని గంటా ధ్వజమెత్తారు. ఒక పోస్టు ఫార్వర్డ్ చేసిన కారణంగా తన ఆత్మీయ మిత్రుడు నలంద కిషోర్ ను వేధించి పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ లపై ఇష్టానుసారంగా సోషల్ మీడియా పోస్టులు పెడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, తాట తీస్తామని ఆయన హెచ్చరించారు.జగన్ రాజ కీయ వేధింపులకు సాక్షాత్తు చంద్రబాబు నాయు డు సహా అచ్చెన్నాయుడు,రఘురామ కృష్ణం రాజు, కొల్లు రవీంద్ర తదితరులు అనేక మంది ప్రత్యక్ష సాక్షులని వివరించారు.

# అభివృద్ధి పథంలో మధురవాడ.





- జీ.వీ.ఎం.సీ (మధురవాడ) జోన్-2 పరిధి 5 వ వార్డులో
- 10 కోట్ల20లక్షల అంచనా వ్యయంతో పలు అభి వృద్ధి పనులకు శంకుస్థాపన
- భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు.
- శాసనసభ్యులు గంటా కు కృతజ్ఞతలు తెలిపిన 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.

**భీమిలి, పెన్ పవర్, నవంబర్ 08 :** జీ.వీ.ఎం.సీ జోన్-2 పరిధిలో గల 5వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు,5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలతలు శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు,అయోధ్యనగర్ లో సచివాలయం నెం.70నుండి ముత్యాలమ్మ గుడి వరకు,గ్లోబ్ స్కూల్ నుండి మల్లయ్యపాలెం వరకు తారురోడ్డు. బృందావన్ కాలనీ పార్క్ అభివృద్ధి చేయు నిమిత్తం.బొట్టవానిపాలెంలో సామాజిక భవనం నిర్మాణం, అయ్యప్పనగర్, చాకలిపేట,గాంధీనగర్,గణేష్ నగర్, వికలాం గులకాలనీ,డ్రైవర్సాకలనీ,శివశక్తినగర్,కార్పెంటర్స్ కాలనీలలో సి.సిరోడ్డులు.కాలువలు, స్వతం త్రనగర్ లో పార్క్ అభివృద్ధి చేయు నిమిత్తం. సాయిరాం కాలనీ,బోయపాలెం కాలనీ, పరదేశి పాలెం,మారికవలస గ్రామంలో సి.సి రోడ్డులు, కాలువలు, బోరవానిపాలెం,శ్రీనివాసనగర్ లలో పార్కులు,వికలాంగుల కాలనీ,డ్రైవర్స్ కాలనీ, కార్పెంటర్స్ కాలనీలలో వాటర్ సప్లై పైప్ లైన్స్ అభివృద్ధి చేయు నిమిత్తం శంకుస్థాపన లునిర్వ హించారు.5వ వార్డు పరిధి సాయిరాం కాలనీ, బొట్టవానిపాలెం,నగరంపాలెం,లో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పర్యటి స్తూ శంకుస్థాపనలు నిర్వహించారు.అనంతరం భీమిలి ఎమ్మెల్యే గంటా.మాట్లాడుతూ..ప్రతి వార్డులలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, సి.సి.రోడ్లు,డ్రైనెజ్లు, త్రాగునీరు,విద్యుత్ దీపా లు, పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.అనంతరం కార్పొరే టర్ మొల్లి హేమలత మాట్లాడుతూ,వార్డులో మౌలిక వసతుల కల్పనకు సహకరించిన గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞ తలు తెలిపారు.ఆయన సహకారంతో జీ.వీ. ఎం.సీ కౌన్సిల్ సమావేశాల్లో ఐదవ వార్డ్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లానని తద్వారా 10కోట్ల20లక్షల అంచనా వ్యయంతో పలుఅభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపనలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పీ సింహాచలం, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరా వు,రాష్ట్ర టిడిపి నాయకులు పిల్లా వెంకట్రావు, టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాంద్రాశి అప్పలరాజు, బోయి శ్రీను,భీమిలి నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డు టిడిపి, జనసేన అధ్యక్షులు పిల్లా నరసింగరావు, నాగోతి వెంకట సత్యనారాయణ, దేవర శివ,ఈగల రవికుమార్,బోయ రమాదేవి, ఆవాలనీలయ్య,బొడ్డేపల్లి రంగారావు,వైకుంఠ రావు, కర్మోజి గోవిందరావు, రోనంకె నారాయణరావు,దుర్గారావు, మన్మధరావు, పాపారావు, జగన్నాథం,మహిళా నాయకురాలు సరస్వతి,అనిత,సునీత,నాగోతి అనిత, దేవి,ఆదిలక్ష్మి, గీత,నాగోతి అప్పలరాజు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం విశేష కృషి ఐదవ వార్డ్ లో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని జరిగిన అన్ని కౌన్సిల్ సమావేశాల్లలో కమిషనర్, మేయ ర్ ల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చాలా పోరాటం చేశానని కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టిడిపి కార్పొరేటర్ ననే వివక్ష చూపి త్రాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించలేదని అయి నను గట్టిగా పోరాటం చేస్తే అయ్యప్ప నగర్ నుండి శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వరకు మరియు శారద నగర్ లో సుమారు కోటి 15 లక్షలు వ్యయం తో పైపులైన్లు వేయడం జరిగిందని, మిగిలిన స్వయంకృషి నగర్ నుండి కార్పెంటర్ కాలనీ వరకు వేయవలసిన పైప్ లైన్ ఫైళ్లను చాలా సార్లు కావాలనే రిజెక్ట్ చేసేవారని, అయినను నా పోరాటం ఆపలేదని భగవంతుని దయతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చోరవుతో ఐదో వార్డులో త్రాగునీటి సమస్య పరిష్కారానికి శుక్రవారం సుమారు 4 కోట్ల వ్య యంతో శంకుస్థాపన చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## భాగా పండిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించాలి





- కాఫీ మార్కెటింగ్ పై రైతులకు అవగాహన సదస్సు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 08.** మండలంలో గల పెదగూడ, బంగారుమెట్ట, కించాయిపుట్టు, పంచాయతీల పరిధిలో గల పనస, కుజబంగి, దారపల్లి గ్రామాలలో కాఫీ మార్కెటింగ్ పై కాఫీ రైతులకు లైజేన్ వర్కర్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో రైతులను ఉద్దేశించి కాఫీ అనుసంధాన కార్యకర్తలు నర్సింగ్, హరికృష్ణ మాట్లాడుతూ.. బాగా పండిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించి విక్రయించాలన్నారు. పక్వానికి వచ్చిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించి పార్చ్ మెంట్ చేసి పది నుంచి పన్నెండు రోజులు సిమెంట్ కల్లంలో ఆరబెట్టుకొని గిరిజన సహకార సంస్థలో విక్రయించాలని రైతులకు సూచించారు. ఇంటి పరిసరాల్లోని మట్టినేలలో గాని పశువులశాల పక్కన గాని, పేడ నీళ్లు చల్లిన ప్రదేశంలో గాని కాఫీపండ్లను ఆరబెట్టకూడదని దీనివల్ల నాణ్యత తగ్గుతుందన్నారు. కాఫీ పళ్ళు 44, అరేబికా పార్చిమెంట్ కాఫీ 285, చెర్రీ కాఫీ 150 రూపాయలతో ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తుందన్నారు. దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని, జీసిసిలోనే కాఫీ విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి సిబ్బంది హనుమంతరావు, కొండలరావు, రామూర్తి, కాఫి లైజన్ వర్కర్స్ తిరుపతి, చందు, ఈశ్వరరావు, శంకర్రావు, లైకోన్, రామచందర్, యుగంధర్, జగ్నదంతో పాటు ఆయా గ్రామాల కాఫీ రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందాలంటే... బ్యాంక్ అకౌంట్ కి "ఆధార్" అనుసంధానం తప్పనిసరి...!

మారుమూల పలక జీడి లో సచివాలయ సిబ్బంది గిరిజనులకు అవగాహన.



**కొయ్యూరు పెన్ పవర్ నవంబర్ 8:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే బ్యాంక్ ఎకౌంట్లకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా అవ్వాలి. మండలంలోని అతి మారుమూల పంచాయితీ యు చీడిపాలెం పంచాయతీ పరిధిలో గల పలకజీడి గ్రామంలో ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ ఆదేశాల మేరకు శు క్రవారం గిరిజనులతో సచివాలయ సిబ్బంది సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది గిరిజనులతో మాట్లాడుతూ ఎన్పీసీఎల్ ఇనాక్టివ్ ఉన్న బ్యాంక్ అకౌంట్స్ ని ఆధార్ కార్డుతో బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేసుకోవాలని గ్రామ సచివాల సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మనాభం మహిళా పోలీస్ జ్యోతి వెటర్నరీ అసిస్టెంట్ బ్యాంకు ఖాతాదారులకు వివరించడం జరిగింది. రాబోయే కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాలు మీకు సక్రమంగా ఉండాలంటే బ్యాంక్ అనుసంధానం తప్పనిసరి అని ఖాతాదారులకు సచివాలయ సిబ్బంది తెలియజేశారు

# ప్రభుత్వానికి ధన్యవాదములు





**విశాఖ పశ్చిమం, పెన్ పవర్ నవంబర్ 08:** శారదా పీఠం కి గత ప్రభుత్వం అడ్డగోలుగా కేటాయించిన భూములు ప్రభుత్వం స్వాదీనం చేసుకోవడం సంతోషం రాష్ట్రంలో ఇలాంటి అక్రమ భూ కేటాయింపులు అన్ని రద్దు చేయాలని విదస%శీ% కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేసారు...

శారదా పీఠం భూములు ప్రభుత్వం స్వాదీనం చేసుకునీ అధికారులు బోర్డులు పెట్టిన నేపథ్యంలో విదస%శీ% ప్రతినిధులు మరోసారి ఈ భూములను పరిశీలించింది ...

ఈ సందర్భగా పత్రికా ప్రతినిధుల తో వెంకట రావు మాట్లాడుతూ విదస%శీ% పోరాటానికి స్పందించిన ప్రభుత్వం పరాదీనం ఆయిన 225 కోట్ల రూపాయల ప్రజా ఆస్తిని కాపాడిందని కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ మంచి నిర్ణయ%శీ% పట్ల ముఖ్య మంత్రి కి విదసం ధన్యవాదాలు తెలుపుతుందన్నారు ... వందల కోట్లు విలువైన ఈ భూములేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వేల కొట్లు విలువైన ప్రభుత్వ భూములు , అసైన్డ్ భూములు, దళితుల భూములు , ఇతర ప్రైవేటు భూములు వైసీపీ పెద్దలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డదారిలో నొక్కేసారని వాటినీ ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు...

సరస్వతీ పవర్ భూముల్లో అసైన్డ్ భూములు ఉన్నాయని ఉప ముఖ్య మంత్రి ప్రకటన ఆధారంగా సర్వేచేసి అటవీ, అసైన్డ్ భూములు వెనక్కి తీసుకోవాలని , విశాఖలో సర్వే నంబర్ / టీ ఎస్ నంబర్ 1196, 1197, 1028 లో గల దసపల్ల భూములను తిరిగి 22%ఖ% జాబితాలో పెట్టే చర్యలను కూడా ప్రభుత్వ%శీ% వేగవంతం చేయాలి కోరారు... అలాగే ఇన్సైడ్ ట్రేడింగ్ లో అక్రమార్కుల చేతుల్లో ఇరుక్కున్న దళితుల ఫ్రీ హోల్డ్ భూములకు విముక్తి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు...

ఈ కార్యక్రమంలో జాజి ఓంకార్, బులా భాస్కర రావు, గుడాల ఈశ్వర రావు, మూర మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 26న కలెక్టరేట్ లో మహాధర్నా జయప్రదంచేయండి.-సిఐటియు



**అరకులోయ పెన్ పవర్ 8:** నవంబరు 26వ తేదీన అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కలెక్టర్ ఆఫీస్ వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటంగా నిరసనగా పెద్ద ఎత్తున ప్రదర్శన మహా ధర్నా జయప్రదం చేయాలని. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు అరకులోయలో శుక్రవారం గిరిజన సంఘం కార్యాలయంలో భవన నిర్మాణ రంగం పెయింటర్స్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్మికులకు అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్దించాలని, కనీస వేతనం 26000 కార్మికులకు చెల్లించాలని, గిరిజన రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని హేయ్ అన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 3 పునర్దించాలని ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించరాదని తదితర డిమాండ్లతో ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ మహా ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు గిరిజన రైతులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# తిమ్మాపురం లో జీ.వీ.ఎం.సీ కమిషనర్ పర్యటన





● ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబ ర్ 08.** :తిమ్మాపురం ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు జీ.వీ.ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమా ర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జీ.వీ. ఎం.సీ 1వ జోన్ 4 వ వార్డ్ పరిధిలోని తిమ్మాపురం లో కార్పొరేటర్ దౌలపల్లి ఏడు కొండలరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా 4 వ వార్డు కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి పలు సమస్యల ను తెలియపరచగా కమిషనర్ స్పందిస్తూ తిమ్మాపురం ప్రజలకు మౌలిక వసతులు కల్పి స్తామని ముఖ్యంగా తాగునీటి సమస్య ఉందని అందుకు ఈ.ఎల్. ఎస్.ఆర్ నీటి ట్యాంకును, అలాగే పలుచోట్ల బోర్లను ఏర్పాటుకు ప్రతిపా దనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజును ఆదేశించారు. ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాలు సరిగా లేనందున విద్యుత్ దీపాలు ఏర్పాటు పై చర్యలు తీసుకుంటున్నా మని, ఇక్కడ పలు నివాసాలకు ఆస్తి పన్నులు విధించాలని కార్పొరేటర్ తెలిపారని వాటికి పన్నులు వేసేందుకు పరిశీలిస్తామని తెలిపారు. తిమ్మాపురం ప్రాంతంలో నిరుపయోగంగా శిధి లాయవస్థలో ఉన్న పురాతన తుఫాన్ రక్షక భవనాలు నాలుగు ఉన్నాయని వాటిని పరిశీ లించి కార్పోరేటర్ విన్నపం మేరకు తొలగించేం దుకు చర్యలు చేపడతామన్నారు. తిమ్మాపురం పరిసర ప్రాంతాల లో పలుచోట్ల భూ ఆక్రమణ లు జరుగుతున్నాయని వాటిపై నిఘా ఏర్పాటు చేసి ఆక్రమణలు జరగకుండా చూడాలని ఏ.సి. పి రామకృష్ణను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో సహాయక ఇంజనీరు సురేష్, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# తాటాకు ఇళ్ళు దగ్ధం లక్ష రూపాయిలు ఆస్తి నష్టం.



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 8:** మండలంలోనీ ఆడాకుల పంచాయితీ కన్నంపేట లో శుక్రవారం ప్రమాదవశాత్తు తాటాకు ఇళ్ళు దగ్ధం అయ్యింది. ఈ ఇంటి యజమానురాలు తెలిపిన సమాచారం మేరకు కూలీ పనికి వెళ్లిన తమకు తన ఇళ్ళు కళిపోయినట్టు తెలపగా వచ్చి చూసే సరికి ఇంట్లో ఉన్న బట్టలు,ఫర్నిచర్, బియ్యం,ఇతర సామాగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యినట్టు తెలిపింది.ఇంట్లో వంట గదిలో నుండీ ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్టు గుర్తించినట్టు తెలిపారు.దీంతో సుమారు లక్ష రూపాయిలు మేర ఆస్తి నష్టం వాటిల్లినట్టు ఇరట సోములమ్మ తెలిపింది ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణం చేపడితే చట్ట రీత్యా చర్యలు తప్పవు.

● రెవిన్యూ,పోలీసు శాఖల అధికార్లు హెచ్చరిక .



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 8:** మండలం లోని కినపర్తి పంచాయితీ వలసంపేట రెవిన్యూ గ్రామం పరిదిలో ప్రధాన రహదారినీ అనుకుని ఉన్న గాయాలు భూమి లో ఎవరైనా వ్యక్తులు అక్రమ నిర్మాణాలు జరిపితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవటం తప్పదని తహసీల్దార్ ఎల్ వి ప్రసాద్ మరియు ఎస్ ఐ కిషోర్ వర్మ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు కినపర్తి పంచాయితీ వి అర్ ఓ గంగా భవానీ మరియు అర్ ఐ,సర్పంచ్ రిముల శ్రీనివాస్ పోలీస్ అధికార్లు ఆధ్వర్యంలో ఇక్కడ వలసంపేట గ్రామం నందు ప్రభుత్వ గాయాలు భూమి,సర్వే నెంబర్ 51, లో విస్తీర్ణం లో 4-94 సెంట్లు భూమిలో (జాతీయ రహదారి ఎన్ హెచ్ 516 ఈ లో వద్ద) 0- 32 సెంట్లు భూమి పోయిందనీ,దీని మిగులు భూమి 4-62 సెంట్లు భూమి నీ కృషాదేవిపేట కు చెందిన తానరీ నా (బి సి ) కి చెందిన గిరిజనేతరుడై ఉన్న వ్యక్తి సాగుచేస్తు అక్రమ నిర్మాణం చేస్తుండగా ,సర్పంచ్ , వి అర్ ఓ గంగా భవానీ ,అర్ ఐ ,గ్రామస్తులు అందరి కలిసి ఈ స్థలంలో అక్రమ నిర్మాణం జరిపితే చట్ట రీత్యా చర్యలు తీసుకోవటం తప్పదనంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు వి అర్ ఓ గంగా భవాని ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

## జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వి. వరప్రసాద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వి.వరప్రసాద్ శుక్రవారం జీకే వీధి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. జీకే వీధి సీఐగా బాధ్యతలు స్వీకరించిన వరప్రసాద్ గతంలో విజయవాడ సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు.


# సోషల్ మీడియాతో తస్మాత్ జాగ్రత్త





● చోరీ కేసుల్లో పోయిన నగదు కన్నా సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు కోల్పోతున్నారు: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా
● సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం చేయడం, వ్యక్తి హననం, కులమత వర్గ విభేదాలు సృష్టించే వ్యక్తులు తస్మాత్ జాగ్రత్త! సాంకేతిక నైపుణ్యంతో అటువంటి నేరాలను పాల్పడే నిందితులను వదిలిపెట్టం:జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా
● సోషల్ మీడియా పోస్టులు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాల చేధనకు అనకాపల్లి లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం
● శిక్షణ తరగతులకు హాజరైన అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పోలీసు అధికారులు, ఐటి కోర్ సిబ్బంది

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ అనకాపల్లి, నవంబర్ 08:** కంప్యూటరు నైపుణ్యం, మెలుకువ లతో సైబర్ మోసాలను సులువుగా చేధించవచ్చునని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సైబర్ నేరాల దర్యాప్తు కు చేపట్టాల్సిన మెళుకవులు, సాధించాల్సిన నైపుణ్యం కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ముఖ్య అతిధిగా హాజరై, శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ..సైబర్ మోసాల కేసులను మరియు సోషల్ మీడియా కేసులు దర్యాప్తుకు సంబంధించి ప్రత్యేకమైన టూల్స్ ద్వారా ఖచ్చితమైన సమాచారం, నేరానికి పాల్పడిన ప్రదేశం గుర్తించవచ్చు అన్నారు. దర్యాప్తుకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చేసుకోవడం ద్వారా అధికారులు సైబర్ నేరాల కేసులను కనిపెట్టవచ్చన్నారు. సైబర్ నేరాల జరిగిన వెంటనే ఫిర్యాదులు ఇచ్చినట్లయితే అటువంటి వారి నగదును పోకుండా రక్షించవచ్చన్నారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు కోటి 20 లక్షల రూపాయలు పట్టుకున్నట్లు సంబంధిత కోర్టులు ద్వారా త్వరలో బాధితులకు అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.
రానున్న రోజుల్లో చోరీ లలో పోగొట్టుకున్న నగదు కన్నా సైబర్ మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పోగొట్టుకునే అవకాశం ఉందన్నారు. అందుకు అధికారులు ఇటువంటి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారా పటిష్టమైన దర్యాప్తు చేసి ప్రజల కు భరోసా కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు ప్రజలకు వివిధ రూపాల్లో జరిగే సైబర్ మోసాల గూర్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.
దర్యాప్తు అధికారులకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని అందించేందుకు గాను సైబర్ నిపుణులు సాయి రామానుజ పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కావున, సైబర్ మోసాల, నేరాల కేసులను దర్యాప్తు చేసే అధికారులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగు పర్చుకుని, భవిష్యత్తులో పోలీసుశాఖ కు పెను సవాలుగా నిలిచే సైబర్ క్రైం కు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ అన్నారు.
సైబర్ మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత సమాచారాన్ని అందించ వద్దన్నారు. చాలామంది అత్యాశతో, అవగాహన లోపంతో సైబర్ మోసాలకు గురవుతున్నారన్నారు.
సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం చేయడం, వ్యక్తి హననం, కులమత వర్గ లా మధ్య విభేదాలు సృష్టించే వ్యక్తులు తస్మాత్ జాగ్రత్త!
సాంకేతిక నైపుణ్యంతో అటువంటి నేరాలను పాల్పడే నిందితులను వదిలి పెట్టమని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.
సైబర్ నిపుణులు సాయి రామానుజ మాట్లాడుతూ..:
సైబర్ నేరాలను, మోసాలను ఛేదించడం చాలా సులభమని, అందుకు అవసరమైన అవగాహన, వృత్తి నైపుణ్యం దర్యాప్తు అధికారులకు అవసరమన్నారు. కొన్ని మేళకువలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించ గలిగితే చాలా సైబర్ మోసాలను చేధించ వచ్చునన్నారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ వేదికగా జరుగుతున్న వేధింపులు, ఓ.టి.పి. ఫ్రాడ్స్, ఆర్థిక మోసాలు, మొబైల్ లోను యాప్స్ వంటి నేరాల్లో దర్యాప్తు ఏవిధంగా చేయాలి, సాక్ష్యాలను ఏవిధంగా సేకరించాలి, నిందితులను ఏవిధంగా గుర్తించాలన్న విషయాలను పోలీసు అధికారులకు చక్కగా వివరించారు. సైబర్ కేసుల దర్యాప్తులో వ్యవహరించాల్సిన తీరును, ఐపి అడ్రసులు, నిందితులను గుర్తించుకుటకు మెళుకవలను తెలియజేసి, కేసుల దర్యాప్తులో తన సహకారాన్ని అందిస్తానన్నారు.
అనంతరం, సైబర్ నిపుణులు సాయి రామానుజ ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించి జ్ఞాపికను అందజేశారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జీ.ఆర్.ఆర్. మోహన్, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, ఐటి కోర్ సిబ్బంది, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన పలువురు సిఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









# గ్రామాల్లో శత శాతం అక్షరాస్యత పై వాలంటీర్ టీచర్స్ కు శిక్షణ.

కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు వెల్లడి



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 8:** మండల పరిధిలో మారుమూల గ్రామాలతో సైతం శత శాతం అక్షరాస్యత లేకుండా సాధించాలని అందుకోసం వాలంటీర్ టీచర్స్ కృషి చేయాలని ,ఎంపీపీ బడుగు రమేష్ బాబు ,ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ అన్నారు. ఉల్లాస్"ప్రత్యేక అక్షరాస్యత నిర్మూలన లో భాగంగా మండలం పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలో అన్ని పంచాయితీల్లో వాలంటీర్ టీచర్స్ కు " ఉల్లస్ "ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు ఎంపీపీ రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ... నిరక్షరాస్యత నిర్మూలన లో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా కల్పిస్తున్న ఈ ఉల్లాస్ పథకం ద్వారా గ్రామాల్లో నేటికీ చదువు రాని వారిని గుర్తించి తగిన అక్షరాలను నేర్పించాలని అన్నారు.వీరికి ఎంపీడీవో ప్రసాద్,సీడీపీఓ విజయ కుమారి లు శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంఈ ఓ రాంబాబు,,వెలుగు ఏ పిఎం సాధన,పలువురు వాలంటీర్ టీచర్స్ పాల్గొన్నారు.

## 12 వ వార్డు లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

● లీలాసుందరయ్యనగర్ లో టిడిపి సభ్యత నమోదుకు విశేష స్పందన



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 8** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మికంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం విశాఖ తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు.ఆదేశాలతో 12 వ వార్డు బూత్ నెంబర్ 24 లో గల లీలాసుందరయ్యనగర్ నందు కాలనీ అధ్యక్షులు మరియు విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు.ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రతీ ఒక్కరితో పార్టీ సభ్యత్వ నమోదు చేయించి సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు.వార్డు అధ్యక్షులు సత్యం. పందిరి నర్సింగ్ రేపాక భసవదేవుళ్ళు,రాపర్తి గణపతి, గురజాపు వాసు,సర్వసిద్ధి గోపీసాయి,ఒమ్మి సంజయ్, అప్పాజీ,సియాద్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పంచే కొలది పెరిగేది విద్య

విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేసిన డిటి దుమంతి సత్యనారాయణ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీ వెదురుపల్లి గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులకు గూడెం కొత్తవీధి మండల రెవెన్యూ ఉద్యోగి, డీటీ దుమంతి సత్యనారాయణ పెన్నులు, పుస్తకాలు,మరియు ప్యాడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి పంచితే తరిగిపోతుంది, కానీ విద్య పంచిన కొలది పెరుగుతుందని, పేదరికం జయించేది విద్య అని , సమాజంలో పదిమందిలో గుర్తింపును తీసుకొచ్చేది విద్య అని,అటువంటి విద్యను నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు డిటి సత్యనారాయణ వివరించారు. సుమారు 58 మంది విద్యార్థులకు ఆయన పెన్నులు పుస్తకాలు ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాడేలా దార బాబు, గ్రామ పెద్ద శాంతరాజు, మరియు దుమంత భవాని ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రం అధ్యయనం పై ప్రత్యేకంగా కోర్సు

ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్ నాయుడు గణబాబు





**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 08.** :జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం సింధియా జంక్షన్ సమీపంలో గల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారీ టైం అండ్ బిల్డింగ్ ఇన్స్టిట్యూట్ లో శుక్రవారం జరిగిన ఏ హై ఎండ్ స్కిల్ డెవలప్మెంట్ ఫ్యాకల్టీ కార్యక్రమంలో శుక్రవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నా రు, గణబాబు మాట్లాడుతూ సము ద్రం అధ్యయనం పై ప్రత్యేకంగా కోర్సును ప్రవేశ పెట్టడం ఆ విద్య పై అవగాహన కల్పించడం అభి నందనీయమని అన్నారు. స్కిల్ డెవలప్మెం ట్ కోర్సులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ శిక్షణకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు వివిధ ప్రాంతాలకు చెందిన సైకిల్ పాల్గొన్నారు.

## సుజనకోట గంగమ్మతల్లి గర్భగుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 08:**ముంచంగిపుట్టు మండలంలో గల పాతసుజనకోట పంచాయతీ కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి దేవాలయ గర్భగుడి శంకుస్థాపన కార్యక్రమం అశేష భక్తుల మధ్య అంగరంగ వైభవంగా పూజ కార్యక్రమం నిర్వహించరు. గర్భగుడి ఆలయ నిర్మాణశంకుస్థాపనకు గ్రామస్తులు భక్తులు వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు సుజనకోట ఉద్యోగస్తులు హాజరై శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గర్భగుడి నుండి శ్రీ శ్రీ గంగమ్మ తల్లి పోతురాజు విగ్రహ ప్రతిమలు తీసుకొని వెళ్లి దేవాలయంలో ప్రతిష్ట చేసి ప్రతి ఏడాది ఫిబ్రవరి మార్చినెల లో అమ్మవారి పండుగఘనంగా నిర్వహిస్తున్నామని వారు అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్య లు కలగకుండఉండాలని గర్భగుడి ఆలయం నిర్మాణం చేపట్టాలని సుజనకోట గ్రామ ఉద్యోగులు ఆలోచన చేసి ఆర్థిక సహాయం అందజేయడంతో నిర్మాణ పనులు చురుగ్గా సాగించేందుకు గ్రామస్తులు నిర్ణయం తీసుకున్నారు. గర్భగుడి ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి పాల్గొన్న జిల్లా చైర్పర్సన్ అరబీరు సుభద్ర గ్రామస్తులతో మాట్లాడుతూ గర్భగుడి ఆలయ నిర్మాణానికి ఎటువంటి ఆర్థిక సహాయం కావాలన్నా తనకు నేరుగా సంపాదించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు రాజకీయ నాయకులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# కాపులుప్పాడు డంపింగ్ యార్డ్,





● బయోగ్యాస్ ప్లాంట్ ను పరిశీలించిన జీ.వీ.ఎం.సీ కమిషనర్.

**విశాఖ తూర్పు, పెన్ పవర్, నవంబర్ 8 :** మహావి విశాఖ నగరపాలక సంస్థ జోన్-2 పరిధిలో గల కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న బయో %జచీ+% ప్లాంట్ ను మరింత అభివృద్ధి పరచాలని, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు క్లాప్ వాహనాల ద్వారా తరలించిన వ్యర్థాల కొరకు కొరకు ఒక ప్రత్యేక మైన ర్యాంపును ఏర్పాటు చేయాలని ఇంజనీ రింగ్ అధికారులను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఆదేశించారు. శు క్రవారం ఆయన కాపులుప్పాడ బయో సి.ఎన్.జి.ప్లాంట్ ను, డంపింగ్ యార్డ్ ను అధికారులతో కలిసి పరిశీలించారు.కమిషనర్ ముందుగా కాపుల ప్పాడ డంపింగ్ యార్డ్ ప్రాంతంలోనున్న బయో సి.ఎన్.జి.ప్లాంట్ ను సందర్శించి బయోగ్యాస్ ఉత్పత్తి, తయారీ ప్రక్రియ తదితర అంశాలపై వైజాగ్ బయో ఎనర్జీ ఫ్యూయల్ ప్రైవేట్ లిమి టెడ్ నిర్వాహకులు కె.ఎస్.రాజాను ఆరా తీశారు. బయో సిఎన్జి ప్లాంట్ ఇన్స్టాల్డ్ కెపాసిటీ ఒక రోజుకు 1000 కేజీల ఉత్పత్తి కలిగి ఉన్నదని, 5 టన్నుల సాలిడ్ మెన్యూర్, 45 వేల లీటర్ల లిక్విడ్ మెన్యూర్, 30 టన్నుల బయో సి.ఎన్.జి. ఒక రోజు కు తయారవుతుం దని, 50 వేల లీటర్ల ఆర్గానిక్ స్లర్రీ విడుదలవు తుందని కమిషనర్ కు నిర్వాహకులు వివరించా రు. విడుదలైన ఆర్గానిక్ స్లర్రి నుండి పునర్విని యోగ ప్రక్రియను జరపాలని, అలాగే ప్లాంట్ కు రోజు చేరుతున్న వ్యర్థాలను ప్లాంట్ ప్రవేశ ప్రాం తంలో పడవేయకుండా వాటికోసం ప్రత్యేకంగా ఒక పిట్ మాదిరిగా లీచట్ ను ఏర్పాటు చేసుకో వాలని, ఒక వారం రోజుల్లోగా ఈ బయో సి ఎన్ జి ప్లాంట్ మరింత అభివృద్ధికి ప్రణాళికను చేపట్టి నివేదికను సమర్పించాలని నిర్వాహకు లకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఆ సమీపంలో ఉన్న కంపోస్టు తయారీ పిట్స్ ను సందర్శించి తయారైన ఎరువును పరిశీలించా రు. ఇకపై కంపోస్టు తయారీ కోసం వచ్చిన తడి వ్యర్థాలను బయోగ్యాస్ ప్లాంట్ కు తరలించా లని సహాయ వైద్యాధికారి డాక్టర్ కిషోర్ కుమార్ ను కమిషనర్ ఆదేశించారు.అనంతరం కాపుల ప్పాడలో డంపింగ్ యార్డ్ నందు క్లాప్ వాహ నాల ద్వారా తరలిస్తున్న వ్యర్థాలను పరిశీలించి అధిక మొత్తంలో వ్యర్థాలు ఎందుకు పేరుకుపో యి ఉన్నాయని సహాయ వైద్యాధికారిని ఆరా తీశారు. వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పు డు వ్యర్థాలను జిందాల్ ప్లాంట్ కు తరలించేం దుకు వీలుగా వెంటనే ఒక ర్యాంపును నిర్మించా లన్నారు. అక్కడ ఉన్న రాగ్ పిక్కర్ల ను గమనిం చి చేతులకు బ్లౌజులు, కాళ్లకు బూట్లు తప్పనిస రిగా తొడుక్కోవాలని వారికి కమిషనర్ సూచిం చారు. రాక్ పిక్కర్ల కొరకు ప్రత్యేకంగా ఒక మెటీ రియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు. ఆ ప్రాంతంలో బయో మైనింగ్ ప్రదేశాన్ని పరిశీలించి వాటికి ప్రత్యేకంగా ఫోటోలు తీసి, ఆ ప్రాంత విస్తీర్ణం తదితర వివరా లతో నివేదికను సమర్పించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామకృష్ణకు కమిషనర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో రెండవ జోనల్ కమిషనర్ పి సింహాచలం, అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ , శాని టరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నా రు.

## “సరియపల్లి”గ్రామానికి తప్పని నీటి కష్టాలు..

● పేరుకే ఇంటింటి కులాయిలు
● నీటి కోసం తప్పని కాలినడక కష్టాలు
● మీకు మా ఓటు తప్ప మా సమస్యలు పట్టవా
● పట్టించుకోని పంచాయతీ అధికారులు ,నాయకులు





**అనంతగిరి, పెన్ పవర్, నవంబర్ 08 :** పంచాయతీలకు పల్లెటూర్లు పట్టు కొమ్ములుగా భావిస్తారు కానీ ఈ బీంపోలు పంచాయతీ సరియపల్లి గ్రామానికి మాత్రం వర్తించదేమోనని విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు వివారాల్లోకెళ్తే.... అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బీంపోలు పంచాయితీ సరియపల్లి గ్రామంలో పేరుకే ఇంటి ఇంటికి కులాయిలు, మంచి నీటి కోసం గిరిజన మహిళలు కాలినడకన అర కిలోమీటర్ దూరం వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందంటే ఆ పంచాయతీలో ఉన్న అధికారులు , నాయకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో పరిస్థితి అర్థమవుతుంది రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి కోసం లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్తున్నా ఈ సరియపల్లి గ్రామంలో సుమారు ఆరు నెలలు నుండి కుళాయిలు మరమ్మత్తుల గుర్రై పాడైపోగా పట్టించుకునే వారే కరవయ్యారు. కానీ ఎన్నికల సమయంలో మీ గ్రామానికి రోడ్లు వేస్తాం, మంచినీరు సౌకర్యం కల్పిస్తాం అంటూ ప్రసారాలు చేసుకుంటూ ఓట్లు కోసం వచ్చే నాయకుల జాడ ఇలాంటి పరిస్థితుల్లో కనిపించదు పంచాయతీ నాయకులకు,అధికారులకు పలుమార్లు కులాయి మరమ్మత్తులు చేయమని తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు కనీసం స్పందించకపోవడంతో
మా గ్రామానికి అర కిలోమీటర్ దూరంలో ఉన్న గోస్తని నది లోకి కాలినడకన వెళ్లి చలమా నీటిని తెచ్చుకొని త్రాగుతున్నామని ఈ కలుషిత నీరు త్రాగడం వలన మా గిరిజన ప్రజలకు అనేకమైన రోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిసినప్పటికీ తప్పని పరిస్థితిలో ఈ నీటిని త్రాగుచున్నామని గ్రామం లో చాలామంది అనారోగ్యంతో బాధ పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరిచారు . ఇకనైనా మా గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరిస్తారని లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని సరియాపల్లి గ్రామస్తులు తెలిపారు.

## నూతన ఒరవడికి శ్రీకారం






● పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్
● నగర పోలీసు కమీషనర్ డా.శంఖ బ్రాత బాగ్చి,

**క్రైమ్ బ్యూరో రిపోర్టర్, పెన్ పవర్, విశాఖప ట్నం నవంబర్ 08 :** ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నందు మొట్టమొదటి సారిగా సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధా న్యం ఇస్తూ నగర పోలీసు కమీషనర్ డా.శంఖ బ్రాత బాగ్చి, ఐ.పి.ఎస్. విశాఖ కమిషనరేట్ నందు కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ పదో న్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజే యు కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే,నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన 03 సివిల్ కానిస్టేబుళ్ళు హెడ్ కానిస్టేబుళ్ళుగా, 02 ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుళ్ళు ఆర్మడ్ రిజ ర్వ్ హెడ్ కానిస్టేబుళ్ళుగా,02 హెడ్ కానిస్టేబు ళ్ళు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ల గా, 01 ఆర్మడ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ ఆర్మడ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందడం జరిగినది.
సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సి పి పోలీసు శాఖ నందు పదోన్నతి పొందిన సదరు ఎనిమిది మంది సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు కమిషనర్ సమావేశమందిరం కు ఆహ్వానించి , నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను స్వయముగా అందజేశారు.




## భవన నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయండి.

చింతపల్లిలో ఇస్లామిక్ కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జమాతే ఇస్లాం రాష్ట్ర అధ్యక్షుడు రఫీక్.



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 08 :-** ముస్లిం మహిళలు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించుకునేందుకు చింతపల్లిలో ఇస్లామిక్ కేంద్రం కోసం ప్రత్యేక భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు ముహమ్మద్ రఫీక్ విచ్చేసి స్థానిక ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం పిల్లలు ఖురాన్ శిక్షణ, నమాజ్ ఆచరణ, మహిళలు నమాజులు ఆచరించేందుకు ఈ భవన నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందన్నారు. అదే క్రమంలో ముస్లింలు శు భకార్యాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇస్లామిక్ కేంద్ర భవనం ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్, ముస్లిం కమిటీ సభ్యులు, జమాతే ఇస్లాం కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అమ్మవారి దారకొండ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని వినతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం అమ్మవారి దారకొండ గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపీటీసీ అంపురంగి బుజ్జి బాబు తో కలిసి గ్రామస్తులు శుక్రవారం పాడేరు వెళ్లి మీకోసం కార్యక్రమంలో పాల్గొని గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐటిడిఏ పిఓ కు వినతి పత్రం అందించారు. వినతి పత్రంలో ప్రధానంగా గ్రామపంచాయతీ అతి చిన్నది కావటంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, పంచాయతీలో ముఖ్యంగా పాఠశాల, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుని స్థానంలో ఉపాధ్యాయుని నియామకం, చెక్ డ్యాములు, రోడ్లు బ్రిడ్జిల కొరకు వినతి పత్రంలో కోరారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అమ్మవారి దారకొండ పంచాయతీ నుండి సుమారు 26 మంది వెళ్లి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా గాలికొండ ఎంపిటిసి బుజ్జిబాబు, పెద్దలు రామారావు చంటిబాబు ఆనందరావు మల్లేశ్వరరావు బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వెల్ఫేర్ డే జిల్లా ఎ.స్పీ.వకుల్ జిందల్





- పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- సిబ్బంది సమస్యల పరిష్కారంకు ప్రత్యేకంగా పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ
- పోలీసు సిబ్బంది సమస్యల పట్ల సానుకూలం గా స్పందించి
- సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి,
- పరిష్కారానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీ

క్రైమ్ బ్యూరో, రిపోర్టర్ పెన్ పవర్ విజయనగ రం నవంబర్ 08 :విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ నవంబరు 8 న జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమా నికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరు లోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపర మైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# విజయ్ సాయి రెడ్డిని కలిసిన 13వ వార్డు కార్పొరేటర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 8,** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ గా నియమింపబడ్డ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ని సీతమ్మధార అయన నివాసంలో కలిసి సాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన 13 వార్డ్ కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ దంపతులు. సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూరాజకీయపరంగా గెలుపోటములు సహజమేనని ఓటమి సమయంలో అస్థిర వాతావరణం నెలకొనడం సహజమేనని కృంగిపోకుండా రాబోయే 2027లో వైసిపి అధికారంలోకి రానుందని నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సునీత దంపతులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వైసీపీ సీనియర్ నాయకులు మురళి అప్పారావు కార్యకర్తలు పాల్గొన్నారు

# హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదీ జైలు శిక్ష

కొయ్యూరు సీఐ పి వెంకటరమణ



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 8** :అల్లూరి జిల్లా మంప పోలీస్ స్టేషన్ పరిధిలో బూదరాళ్ల పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో 2010లో జరిగిన హత్య కేసులో విశాఖపట్నం పి డి జె న్యాయ స్థానం ముగ్గురు ముద్దాయిలకు జీవిత ఖైదీ జైలు శిక్షతో పాటు 40 వేల రూపాయలు జరీమాన విధించిందని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకటరమణ తెలిపారు శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... 2010 కొత్తపల్లి గ్రామంలో కొర్ర బోజ్జయ్య అని వ్యక్తిని కొత్తపల్లి గ్రామానికి చెందిన గెమ్మెలి రాంబాబు గెమ్మెలి శ్రీను ,పాంగి బుజ్జిబాబులు వివాదం కారణంగా హత్య చేయడంతో అప్పట్లో కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. దీనిపై కోర్టు విచారణ అనంతరం న్యాయస్థానం శుక్రవారం జీవిత ఖైదీతో పాటు రూ. 40000 జరీమానా వీధించడం జరిగిందని సిఐ వెంకటరమణ తెలిపారు.

# నగర అర్మ్డ్ రిజర్వ్ ను సందర్శించి ,యాన్యు వల్ ఇన్ స్పెక్షన్



● నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి



**క్రైమ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబ ర్ 08** :నగరంలో లా %ు% ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా ఇప్పటి కే పలు క్రైమ్, లా %ు% ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేష న్లు, పలు ఏ.సి.పి సబ్ డివిజన్ల నందు, సిటీ స్పెసిల్ బ్రాంచ్ లను సి పి.ఇన్ స్పెక్షన్ చేపడు తున్న విషయం విధితమే.నగర అర్మ్డ్ రిజర్వ్ నందు సి.పి చేపట్టిన ఈ యాన్యువల్ ఇన్ స్పెక్షన్ నందు మొదటగా సి పి. సిబ్బంది పెరేడ్ ను పరిశీలించి, పరిశీలన వాహనంలో సిబ్బంది టర్న్ ఔట్ పరిశీలించారు, డాగ్ స్క్వాడ్ యొక్క పనితీరు పరిశీలించిన సి.పి, సిబ్బంది చేసిన లాఠీ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, పి.ఈ.టీ, బ్యాండు, వెపన్ స్ట్రిప్పింగ్ అండ్ అసెంబ్లింగ్ లను పరిశీలించారు, అత్యవసర సమయాలలో గుంపులను చెదరగొట్టేందుకు వినియోగించే మల్టీ షెల్ లాంచర్, వజ్రా వాహనం ద్వారా వాడే మల్టీ బ్యారెల్ లాంచర్ లను ప్రయోగించిన తీరును పరిశీలించారు.అనంతరం అర్మ్డ్ రిజర్వ్ నందు వినియోగిస్తున్న క్వార్టర్ మాస్టర్ సామాగ్రిని పరిశీలించారు, సిబ్బంది నుండి పలు వినతులు స్వీకరించిన అనంతరం సిపి గారు మాట్లాడుతూ 2016 తరువాత నగర ఏ.ఆర్ కు యాన్యువల్ ఇన్ స్పెక్షన్ నిర్వహించడం ఇదేనని అధికారులు తెలిపారు అనీ, ఇన్ స్పెక్షన్ నిర్వహించడం మీకు, అధికారులకు ఎంతో ఆవశ్యకమనీ తద్వారా ఉన్న సమస్యలను గుర్తించి తక్షణం పరిష్కరించవచ్చని అన్నారు , సిబ్బంది ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలనీ, ఏ సమ స్య వచ్చినా తాను ఇచ్చిన ఫోన్ నంబరు 7995 095799 ద్వారా సంప్రదించమని, యెటువంటి సలహాలు ఉన్నా తెలియజేయమని తెలిపారు.

# ఉచిత గ్యాస్ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీటీసీ పసుపులేటి నాగమణి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 8:** పేదలకు ఆర్థికంగా మేలు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ పథకాన్ని గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడెం కొత్తవీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు.ఉచిత గ్యాస్ పొందటానికి మార్చి 31వ తేదీ లోగా లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోవాలని అధికారులు సూచించారని ఆమె అన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటం అభినందనీయమని అన్నారు. దీపం పథకంలో అర్హులకు మూడు గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ఈ పథకం అమలులో లబ్ధిదారులు గ్యాస్ డీలర్ వద్ద లేదా గ్యాస్ డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయ్ వద్ద ఈ కేవైసీ చేయించుకోవచ్చునని సూచించారు.ఈ పథకంలో ప్రయోజనం పొందగోరు లబ్ధిదారులు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా రిజిస్టర్ గ్యాస్ ఏజెన్సీ తో గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకొని నిర్ణీత గ్యాస్ ధర యధావిధిగా సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించాలని సూచించారు. గ్యాస్ కలెక్షన్ ఉన్న లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న మూడు గ్యాస్ సిలిండర్ల ఉచిత పథకం ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ నాగమణి సూచించారు. అలాగే మండల పరిధిలో ఉన్న పలు సమస్యలను ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి గారి సారథ్యంలో పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండలంలో విరివిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని పొంది భవిష్యత్తుకు భరోసాను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి విశేషంగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

# విజయవాడ బుడమేరు వరద విపత్తులో పరిశుద్ధి కార్మికులు సేవలు మరువలేనివి

● దుస్తుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం






**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 08**
గాజువాక నియోజకవర్గం 87 వార్డు పరిధిలో వడ్లపూడి సచివాలయంలో పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి 87 వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం . ఏ ఎమ్ హెచ్ ఓ కిరణ్ కుమార్ పాల్గొని పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ విజయవాడ బుడమేరులో జరిగిన వరద విపత్తు తర్వాత పారిశుద్ధ కార్మికుల పాత్ర వర్ణించలేనిదని, రాష్ట్ర ప్రభుత్వం వారి శ్రమను గుర్తించి వారికి దుస్తులు పంపిణీ చేశారని, ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బొడ్డ సన్యాసి, సానిటరీ ఇన్స్పెక్టర్ , ఓ అప్పారావు.సచివాలయం సిబ్బంది, సానిటరీ సిబ్బంది మూర్తి. శ్రీను. యూనియన్ నాయకులు గణేష్.తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి కానీ ఈ రోడ్డు పరిస్థితి మారడం లేదు



● అధికారుల నిర్లక్ష్యమా.. పాలకుల వైఫల్యమా...



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 08:-** చింతపల్లి మండల కేంద్రం నుండి కడశిల్ప గ్రామానికి వెళ్లేందుకు, అదే విధంగా వివిధ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవాలంటే ప్రస్తుతం ఉన్న ఈ రోడ్డు అస్తవ్యస్తంగా గుంతలు పడి ఉండడంతో రోడ్డుపై ప్రయాణించాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామని వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు అంటున్నారు.నిత్యం వివిధ గ్రామాల ప్రజలతో పాటు మండల అధికారులు కూడా ఈ రోడ్డుపై నుండే ప్రయాణిస్తారు. గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డుపై గుంతలలో నీరు చేరి రోడ్డు మరి ఎక్కువగా గుంతలుగా మారడంతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.
ఈ పరిస్థితి అటు చిన్న కొత్తపాలెం, ఇటు కడశిల్ప పరిధి వరకే ఉన్నదని, దీనిని ఏర్పడిన గుంతలు పూడ్చి, కడశిల్ప గ్రామ వంతెన ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు కోరారు. ఈ విషయమై ఎన్నిసార్లు విన్నవించుకుంటున్న కానీ.. అధికారులు గానీ!,ప్రజా ప్రతినిధులు గాని!ఎవరు కూడా పట్టించుకోవడంలేదని వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయి, పాలకులు వస్తున్నారు పోతున్నారు. కానీ!,ఈ రోడ్డును పట్టించుకున్న నాధుడే లేరని వారు వాపోతున్నారు. ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న ఈ గుంతల రోడ్డును, గుంతలు పూడ్చకుండ ఇలా వదిలేయడానికి కారణమేమిటి? నిత్యం అధికారులు ప్రయాణించే రోడ్డు పరిస్థితి ఇలా ఉందంటే పరిస్థితి ఎలా ఉందో? అర్థమవుతుందని వారు అంటున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమా?పాలకుల వైఫల్యమా?అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపైన పాలకులు, అధికారులు, అదేవిధంగా ప్రభుత్వం, ప్రస్తుతం నియోజకవర్గ శాసనసభ్యులు దీనిపైన వెంటనే స్పందించి సరైన రోడ్డు నిర్మాణం చేసి ఈ గ్రామ ప్రజలకు సహకరించాల్సిందిగా వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# వాముగెడ్డ కొత్తూరులోజలజీవన్ మెషిన్ ద్వారా నీటి కొళాయిలు ప్రారంభం సర్పంచ్ కొర్రా లలిత





**చింతపల్లి నవంబర్ పెన్ పవర్ 08:-** చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయితీ వాముగెడ్డకొత్తూరు గ్రామంలో 7,50,000 అంచన వ్యయంతో జలజీవన్ మెషిన్ ద్వారా నిర్మించిన నీటి కొళాయిలను శుక్రవారం స్థానిక పంచాయితీ సర్పంచ్ కొర్ర లలిత, ఉప సర్పంచ్ ఐబు, వైఎస్ఆర్సిపి నాయకుడుసింహాచలం జనసేన మండలాధ్యక్షుడు బుజ్జిబాబు,కూటమి నాయకులు ప్రారంభించారు. నీటి కుళాయిలను జాగ్రత్తగా వాడుకోవాలని అవసరమైన మోతాదులోనే నీటిని వినియోగించాలని గ్రామస్తులకు నాయకులు సూచించారు. గ్రామంలో నీటి సమస్యలతో ఎన్నో ఏళ్లుగా బాధపడ్డామని మా గ్రామంలో నీటి కష్టాలను గుర్తించి అధికారులు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కుళాయిలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని గ్రామస్తులు అన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్,కూటమి నాయకులను అభినందిస్తూ శాలువతో సత్కరించారు. కూటమి నాయకులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోచెల రాజారావు, గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# ఐరెన్ తరలిస్తున్న వ్యాన్ బోల్తా తృటీ లో తప్పిన పెను ప్రమాదం.



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 8:** మండలం లోని భూదరాళ్ల సమీపంలో దొడవ గొయ్యి వద్ద ఐరన్ ను తరలిస్తున్న వ్యాన్ బోల్తా పడి పెను ప్రమాదం తప్పింది.దాదాపు వంద అడుగుల లోతులో వ్యాన్ పెద్ద లోయలోకి జారిపోయింది.డ్రైవర్ ,క్లీనర్ మాత్రమే ఉన్న ఈ వ్యాన్ లో బోల్తా పడినప్పటికీ ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదని స్థానికులు తెలిపారు.అయితే డ్రైవర్ మద్యం మత్తు లో ఉన్నట్టుగా పలువురుఅనుకుంటున్నారు.ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తమ డొడవ గొయ్యి గ్రామస్తులు తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించడమే ఉల్లాష్ ముఖ్య ఉద్దేశ్యం.....

- మండల పరిషత్ ఏవో పార్థసారథి....






**నాతవరం, పెన్ పవర్ (నవంబర్ 08):** నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించడమే ఈ ఉల్లాష్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని నాతవరం మండల పరిషత్ ఏవో పార్థసారథి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాపవరంలో గల వెలుగు కార్యాలయంలో అక్షరాస్యత కార్యక్రమం గురించి గ్రామ వాలంటీర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ సర్ప్ %ఽ%డి,ఆర్,డి.ఎ వారి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా నిరక్షరాస్యులు ఉన్నారని,ఇప్పటికి వారికి అక్షరాభ్యాసం లేక నిరక్షరాశులుగా ఉన్నారని, ప్రభుత్వం అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 కామిరెడ్డి వరహాల బాబు, వెలుగు ఏపిఎం ఎం,కనకరాజు,మండలంలో గల గ్రామ అక్షరాస్యత వాలంటీర్లు పాల్గొన్నారు.

## మన్యంలో సోలార్ కుంభకోణానికి పాల్పడిన వారు ఎవరైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి

- చింతపల్లి కొయ్యూరు జెడ్పిటిసిలు డిమాండ్



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 08 :** చింతపల్లి, కొయ్యూరు జెడ్పీటీసీలు పోతురాజు బాలయ్య,వారా నూకరాజు మాట్లాడుతూ కొయ్యూరు,జికె వీధి, చింతపల్లి మండలాల్లోని మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంటు లోనీ బ్యాటరీలు, సోలార్ ప్లేట్స్ కాజేసిన కుంభకోణం వాస్తవమే. అయితే ఆ కుంభకోణం లో కొంతమంది వైసిపి నాయకులు హస్తం ఉందని అనడం సరికాదని అన్నారు. అయితే కుంభకోణానికి పాల్పడిన వైసిపి నాయకులు ఎవరో వారి పేర్లు బట్టబయలు చేయవలసిన అవసరం ఆరోపణలు చేసిన వారిపై ఉంటుందని డిమాండ్ చేశారు. మీ ఆరోపణలు నిజమైతే అటువంటి వారిపై మా పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుదనీ అన్నారు. ఇలాంటి పనులు చేసినా వారు ఎవరైనా ఏ పార్టీ నాయకులైన ఉపేక్షించ కూడదని అన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యుత్ లేనీ మారుమూల గిరిజన గ్రామాలకు సోలార్ సిస్టమ్ ద్వారా విద్యుత్ సరఫరా చేయాలని మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ల లోని బ్యాటరీలు ,ప్లేట్లు కొంత మంది అక్రమార్కులు ఈవిధంగా ప్రభుత్వ ఆస్తులను కాజేయడాన్ని త్రీవరంగా ఖండిస్తున్నాం. అక్రమార్కులు ఏ పార్టీ నాయకులైన, ఎంతటివారైనా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. దీపై సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నాం. మన్యంలో ఇలాంటి సంఘటనలు మరలా పురాణవృతం కాకుండా బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై గౌరవ కలెక్టర్ గారికి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వారిని కలిసి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి...

- భ్రష్టు పట్టిన విద్యుత్ స్తంభాలు
- భయాందోళనలో పింపుడువలస ప్రజలు



**అనంతగిరి, పెన్ పవర్,నవంబర్ 08 :** మండలంలో టోకూరు పంచాయతీ పెంపుడువలస గ్రామంలో శుక్రవారం సర్పంచ్ మొస్య పర్యాటించి గ్రామ మౌలిక సదుపాయం పరిశీలించారు. అనంతరం వారుమాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు భూజు పట్టి కన్నాలుపడి విరిగి ఇండ్లపైన కూలిపోయే స్థితిలోనున్నాయని ప్రమాదపు స్థితిలో విద్యుత్ స్థంబాలు దర్శనం ఇస్తుండడం తో గ్రామస్థులు క్షణక్షణం భయంధోలనతో జీవిస్తున్నారని మరమ్మతుల కోసం అనంతగిరి విద్యుత్ శాఖధిపతులకు పలుమార్లు పిర్యాదులు చేసినప్పటికి పట్టించుకోవటంలేదని అధికార్ల నిర్లక్ష్య ధోరణితో నివాస కుటుంబాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం లేకపోలేదని ఆందోళన చెందారు. ప్రాణనష్టం వాటిల్లితే పూర్తిగా విధ్యుత్ శాఖ భాద్యత వాహించవలసి ఉంటుందని హెచ్చరించారు. తక్షణమే విధ్యుత్ స్థంబాలను మర్రమత్తులు చేపట్టి గ్రామప్రజలకు ఆస్థి,ప్రాణనష్టం జరగకుండా ముందుస్టు చర్యాలు చేపట్టి ప్రజలను రక్షించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సమర్ది లక్ష్మణరావు పాంగి మద్దు సమర్ది శ్రీను తదితర గ్రామస్థులు పాల్గొన్నారు

# రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ ను సన్మానించిన కూటమి నేతలు



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ నవంబర్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల పర్యటన నిమిత్తం వచ్చిన బిజెపి అల్లూరి జిల్లా అసెంబ్లీ ఇన్చార్జ్ రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కూడ కృష్ణారావుని గూడెం కొత్తవీధి మండలానికి చెందిన ఉమ్మడి కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా కృష్ణారావు గూడెం కొత్తవీధి మండలానికి రావడంతో మండలంలోని ఉమ్మడి కూటమి నాయకులు వనపల జోగిరాజు,బిజెపి ఎంపీటీసీ రేమల రాజేశ్వరి, జనసేన పార్టీ నాయకుడు బత్తులసిద్ధార్థ మార్క్, తెలుగుదేశం పార్టీ మండల టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు గుంట బుజ్జిబాబు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు ముక్కలి కళ్యాణి,బిజెపి సీనియర్ నేత రిమల పాల్ తదితరులు ఆయనకు ఘన సన్మానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్రైకర్ పథకం కింద గిరిజన నిరుద్యోగ యువతకు అందించే అన్ని రకాల సబ్సిడీ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రైకర్ కార్యక్రమాలు ఇటువంటివి అమలు కాకపోవడం వలన గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఎటువంటి ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఇకపై అటువంటి సమస్యలకు తావు లేకుండా ఉపాధి అవకాశాలు కలిగే అన్ని రకాల కార్యక్రమాలను ట్రైకర్ ద్వారా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. తనకు ఘన సన్మానం చేసిన అందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూడా కృష్ణారావు వెంట బిజెపి నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు వనపల జోగిరాజు, స్టేట్ కాఫీ బోర్డ్ డైరెక్టర్ ప్రభాకర్, రేమల పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న రోడ్డు సౌకర్యం నోచుకోని చాపగడ్డ కుమ్మర వీధి





- రోడ్డు లేక కాలువ దాటి స్కూలికి వెళ్లలేని స్థితిలో విద్యార్థులు
- వర్షాలు పడితే రాకపోకలు బంద్
- ప్రభుత్వం దృష్టికి గ్రామ సమస్యలు.
- జనసేన నాయకులు గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 8 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామ పంచాయితీ కుమ్మరివీధి గ్రామస్తుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్,(సిద్దు) ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు మరియు అరకు పాడేరు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లే వీరవెంకట్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కుమ్మర వీధి గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ సుమారు మూడు దాపలుగా వైసిపి పార్టీని నమ్మి ఓట్లు వేసి గెలిపించుకున్నాం కానీ మా గ్రామానికి ఎటువంటి అభివృద్ధి చేయలేదు. గత ప్రభుత్వ నాయకులకు గ్రామ సమస్యలు కోసం ఎన్నో సార్లు చెప్పిన సమస్యలను పరిష్కరించలేదు. మా గ్రామానికి కేవలం మా ఓట్లు వేయించుకోవటం కోసమే వస్తారు కానీ గ్రామంలో సమస్యల కోసం అయితే ఇప్పటిదాకా ఏ నాయకులు రాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలు చెప్పిన పట్టించుకునే నాధుడే లేడు. మా గ్రామంలో ముఖ్యంగా రోడ్డు సదుపాయం లేనందువలన అనేక ఇబ్బందులకు గురవుతున్నాం. అలాగే మంచినీటి సమస్య, డ్రైనేజీ ఇంకా మరెన్నో సమస్యలతో మా గ్రామస్తులంతా చాలా ఇబ్బంది పడుతున్నాం అని ఆవేదనను వెళ్ళబుచ్చారు . మా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను కూటమి ప్రభుత్వం జనసేన పార్టీ నాయకులకు ఒకసారి మా సమస్యలను తెలియజేయాలని మా గ్రామస్తులంతా ఏకమై మిమ్మల్ని పిలవటం జరిగింది అని జనసేన పార్టీ నాయకులతో అన్నారు. మా సమస్యలను మీ దృష్టిలో పెడితే ఐనా పరిష్కారం దొరుకుతుందని ఆశతో మా గ్రామస్తులు అందరం మీకు ఆహ్వానించి మీ మీద నమ్మకంతో ఈ రోడ్డు బాధ్యతను మీకు అప్పజెప్తున్నాం. కూటమి ప్రభుత్వం దృష్టిలో పెట్టి తగు న్యాయం చేయాలని కోరుచున్నాం అని గ్రామస్తులు తమ గ్రామ సమస్యలను జనసేన పార్టీ నాయకులకు తెలియజేసి వారి సహాయాన్ని అర్థించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు మరియు అరకు పాడేరు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లె వీర వెంకట్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలను ఆశలను నెరవేర్చుటానికి మరియు పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆదేశాలను అనుసరిస్తూ మండలంలో ప్రతి గ్రామానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామ పర్యటనలో పాల్గొని గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వ దృష్టిలో పెడుతున్నాం అన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన గ్రామంలో అభివృద్ధి లేదు గత వైసీపీ ప్రభుత్వ పాలనాలో ఎక్కడ ఎటువంటి అభివృద్ధి చెందలేదు అని ప్రజలు ఆవేదన మాకు తెలియజేస్తున్నారు. కూటమి ప్రభుత్వం దృష్టిలో పెట్టి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు పాంగి చంటిబాబు, కొర్ర రాజు,గెమ్మెల యేసుబాబు,వంతల రాజు, కొయ్యం రామారావు మరియు గ్రామస్తులు పాంగి. దనర్జున్,కొర్ర చందరావు, పాంగి సత్యారావు,పాంగి గోవర్ధన్. తదితరులు పాల్గున్నారు.



## కొత్తూరులో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం





**అనంతగిరి,( పెన్ పవర్) ప్రతినిధి, నవంబర్ 08 :** మండలంలో కొత్తూరు గ్రామ పంచాయతీలో ఇఓపిఆర్డీ లాలం సీతయ్య ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడేలో భాగంగా శుక్రవారం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం పై ప్రజలకు అవగాహనపరుస్తూ ప్రజలందరికీ తడిచెత్త-పొడిచెత్తకు సంబంధించి తగు సూచనలుచేసారు ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్‌లకు తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్,సచివాలయ సిబ్బంది,క్లాప్ మిత్రలు,షెడ్ మిత్ర, ఇతర శాఖల సిబ్బందులు పాల్గొన్నారు.

## వే టు లో ప్రచురితమైన తప్పుడు కథనంతో తమకేమీ ప్రమేయం లేదు.

తెదేపా నాయకులు లోకేష్, మధు.



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 08:-** వే టు లో ప్రచురితమైన వార్త లో చౌడుపల్లి సర్పంచ్ లోకేష్, ఎంపిటిసి మధు అని ప్రచురించడంలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆ పంచాయతీకి చెందిన లోకేష్, మధు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మండలం లోని చౌడుపల్లి పంచాయతీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన జల ఉత్సవం ప్రారంభం కార్యక్రమానికి సంబంధించి " వే టు "లో సర్పంచ్ లోకేష్ అని ఎంపీటీసీ మధు అని ప్రచురించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ ప్రమేయం లేకుండా వే టు లో పొద్దు నీలాంబర్ అనే పేరుతో కథనం ప్రచురితమవడం అందులో చౌడుపల్లి సర్పంచ్ లోకేష్ అని, ఎంపీటీసీ మధు అని ప్రచురితం కావడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. కథనాన్ని ప్రచురించే వే టు న్యూస్ వారు కనీసం పంచాయితీ సర్పంచ్ ఎవరో, ఎంపీటీసీ ఎవరో తెలుసుకోకుండా ఇష్టారీతిన పేర్లు ప్రచురించడంతో ప్రజాప్రతినిధులు (సర్పంచ్, ఎంపీటీసీ) తమను తప్పుగా అర్థం చేసుకుంటున్నారని, వే టు లో కథనాన్ని ప్రచురించిన వ్యక్తి ఎవరో కూడా తమకు తెలియదన్నారు. ప్రజా ప్రతినిధుల పేర్లు తెలుసుకోకుండా కథనాన్ని ప్రచురించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# "నడకదారి" దుర్గంధ భరితం





- 13 వ వార్డ్ లో బహిర్భూమిగా మారిన రహదారులు స్వచ్ఛభారత్ కు తూట్లు
- ఉదయం సాయంత్రం నడుస్తూ "రెండు పనులు" కానిస్తూ,,,
- రోడ్లను పాడు చేస్తున్నారు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 8,**
స్వచ్ఛభారత్ స్వచ్ఛ సర్వేక్షన్ జీవీఎంసీ కి రాష్ట్ర దేశ స్థాయిలో ఎన్ని అవార్డులు వచ్చినా కొందరి నిర్లక్ష్యం బాధ్యతయుతం కారణంగా మిగిలిన వారికి ఇబ్బందికరంగా మారుతున్నారు. 13 వ వార్డ్ అఖరి బస్టాప్ వద్ద ముడసర్లోవ లింక్ రోడ్డు బహిర్భూమి ప్రాంతంగా మారింది. పచ్చని వాతావరణం కనుచూపుమేరలో కొండలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉదయకాలమున వ్యాయామం చేస్తూ నడక ప్రారంభించిన ప్రజలకు రోడ్లకు ఇరువైపులా మనుషులు పశువుల యొక్క వ్యర్థాలతో ఆ ప్రాంతం దుర్గంధ భరితంగా మరాయి. గతంలోస్వచ్ఛభారత్ స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేవి. కొంతమంది ఆకతాయిలు రాత్రి సమయంలో మద్యం సేవించి కాళీ సీసాలు పరిసర ప్రాంతంలో విసిరివేయడం, రోడ్లపై పగలగొట్టడం చేయడం వలన పాదాచారులకు ఉదయకాలమున వ్యాయామం కోసం నడిచే వారికి ఆ ప్రాంతం ఇబ్బందికరంగా మారింది. మందుబాబుల ఆగడాలతో ఉదయం సాయంత్రం సమయంలో వ్యాయామం కోసం నడిచే వెళ్లే వారికి, ఆ ప్రాంతంలో ప్రయాణించే వారికి రక్షణ లేకుండా పోతుంది. ఇదే ప్రాంతంలో ఉత్తమ క్రీడాకారులు,కరాటే లొ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం, కరాటే తరగతుల ద్వారావిద్యను అభ్యసించే విద్యార్థులతో ఈ ప్రాంతం కలకల్లాడుతుంది కానీ ఇక్కడ ఉన్న పరిస్థితిని చూసి విద్యార్థులు,వారితల్లిదండ్రులు భయభ్రాంతులకుగురయ్యారు. ముడసర్లోవ పరిసర ప్రాంతాల్లో ఉన్న రోడ్లు పోలీస్ రిజర్వ్ పోలీస్ అథ్లెటిక్స్ జైల్ సిబ్బంది కి ఐదు కిలోమీటర్లు మూడు కిలోమీటర్ల పరుగులు నిర్వహించి మహిళలు పురుషులు పలు విభాగాలలొ ఎంపిక కాబడి రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఇక్కడి నుండే విజేతలైన వారు వివిధ విభాగాల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పాడుచేస్తున్న వారిపై చర్యలు చేపట్టి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.



# గంజాయి కేసులో యువకులు అరెస్టు

- బంగారు భవిష్యత్తు గంజాయి మయం
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- ఆరుగురు నిందితులను రిమాండుకు తరలిం చిన వన్ టౌన్ పోలీసులు
- నిందితుల వద్ద నుండి రెండు కిలోల గంజాయి స్వాధీనం



**క్రైమ్ బ్యూరో రిపోర్టర్, పెన్ పవర్ విజయన గరం, నవంబర్ 08 :** విజయనగరం పట్టణంలో గంజాయి కలిగి, చిన్న మొత్తాల్లో విక్రయిస్తున్న ఆరుగురు యువకుల ను వన్ టౌన్ పోలీసులు నవంబరు 8న అరెస్టు చేసి, రిమాండుకు తరలించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విజయనగరం మరి యు పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన యువకులు ఒక ప్రాంతంలో చదువుకుంటూ, స్నేహితులుగా ఉంటూ చెడు వ్యసనాలకు అలవాటుపడి, వారి అవసరాలకు ఒడిస్సా నుండి గంజాయిని తీసుకొని వచ్చి, చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి, విక్రయిస్తున్నట్లుగా వన్ టౌన్ పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచా రంతో రైడ్ చేసి ఆరుగురు యువకులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రెండు కిలోల గంజాయిని వన్ టౌన్ పీఎస్ ఇంచార్జ్ సి.ఐ ఎల్.అప్పల నాయుడు సీజ్ చేశారన్నారు. నిందితులు చెడు అలవాట్లకు లోనై గంజాయి సేవిస్తూ, తోటి స్నేహితులకు విక్రయిస్తూ పట్టు బడ్డారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.

# అక్రమ గంజాయి పట్టివేత



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 08.** ముంచంగిపుట్టు మండల పరిధిలో గల దోడిపుట్టు జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 60 కిలోల గంజాయిని ముందస్తు సమాచారం మేరకు మాటు వేసి పట్టుకున్నామని స్థానిక ఎస్సైజె రామకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులకు ఎస్ఐ రామకృష్ణ అందించిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రం నుండి ఆంధ్ర వైపు అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని సమాచారంతో పోలీస్ సిబ్బందితో కలిసి ఒక నిందితుడుని 60 కిలోల గంజాయితో పట్టుకున్నామని ఆయన అన్నారు. పోలీసులను చూసి నలుగురు ముద్దాయిలు సంఘటన స్థలం నుంచి పరారైనట్లు ఆయన అన్నారు. పట్టుబడిన ముద్దాయిని పోలీస్ స్టేషన్లో తరలించి గంజాయి కేసు నమోదు చేసి సదరు వ్యక్తిని రిమాండ్ కు తరలించమన్నారు. ఎవరైనా అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లయితే వారిపై కేసులతో పాటు వారి యొక్క ఆస్తులను సీజ్ చేస్తామన్నారు. అలాగే ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులపై పీడి యాక్ట్ ప్రయోగించవలసి వస్తుందని అన్నారు. కేసు నమోదు కార్యక్రమంలో వీఆర్వో పీ లక్ష్మి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత డిఎస్సీ కోచింగ్ అభ్యర్థులకు జ్ఞానభూమి లాగిన్ లో హాల్ టికెట్లు.

- ఏటీడబ్ల్యుఓ క్రంత్రికుమార్.




**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 8:** ప్రభుత్వం నిరుద్యోగ ఎస్ సి,ఎస్టి అభ్యారులకు కల్పిస్తున్న " ఉచిత డిఎస్సీ " కోచింగ్ పొందే వారికి జ్ఞానభూమి లాగిన్ ద్వారా డౌన్ లోడ్ చేసుకుని హాల్ టికెట్లు పొందవచ్చునని కొయ్యూరు మండల ట్రైబల్ వెల్ఫేర్ అధికారి క్రాంతికుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. అల్లూరి జిల్లా నుంచి మరియు మరే ఇతర ప్రాంతాల నుండీ అయినా డిఎస్సీ ఉచిత డిఎస్సీ స్క్రీనింగ్ టెస్ట్ కు దరఖాస్తు చేసుకున్న వారు కోచింగ్ పొందే ఎస్టీ,ఎస్సి అభ్యర్థులు తమ హాల్ టికెట్ల ను యూజర్ ఐడి మరియు పాస్వర్డ్ ల కొరకు మరియు సచివాలయం లోని విద్య సంక్షేమ కార్యదర్శి నీ నేరుగా సంప్రదించాలని ఏటీడబ్ల్యు ఓ క్రంటికుమార్ ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

# జిల్లా కేంద్రానికి నిలిపివేసిన బస్సు

- యధావిధిగా బస్ సర్వీసును పునరుద్ధరించాలంటున్న విలీన ప్రజలు




**కూనవరం,పెన్ పవర్, నవంబర్ 8.** విలీల మండలాలైన కూనవరం,వి ఆర్ పురం,చింతూరు,ఎటపాక ప్రజలకు జిల్లా కేంద్రం 365 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాడేరు వెళ్లాలంటే ఎంతో ఖర్చుతో వ్యాయా ప్రయాసలు పడి వెళ్లవలసిన పరిస్థితి. పాడేరును జిల్లా చేసిన కొత్తలో బస్సు సర్వీస్ కోసం విలీన మండలాల విద్యార్థులు,ప్రజలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులతో,ప్రభుత్వ అధికారులతో పోరాడి ఏపీఎస్ఆర్టీసీ బస్ సర్వీసును సాధించుకున్నారు. ఆర్టీసీకి ఆదాయం రావడం లేదని పాడేరు టు కూనవరం మీదుగా భద్రాచలం బస్సు సర్వీస్ ను అధికారులు మూడు రోజుల నుండి నిలిపివేశారు. బీద,మధ్యతరగతి విద్యార్థులు,ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లలేక పోతున్నామని అన్నారు. ఆదాయమే పరమావధిగా ఆర్టీసీ అధికారులు ఆలోచిస్తున్నారని,ఆంధ్ర రాష్ట్రానికి మేము చేసిన త్యాగం ఎవరు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లా కేంద్రమైన పాడేరు రావడానికి ముఖ్యంగా ఉద్యోగులు,విద్యార్థులు జిల్లా కేంద్రంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు,పరీక్షలకు సమయానికి చేరుకోలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. దయచేసి ఆర్టీసీ పాడేరు డిపో అధికారులు యధావిధిగా బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్టీసీ డిఎం ఉమామహేశ్వర నాయుడు ను వివరణ కోరగా పాడేరు టు కూనవరం మీదుగా భద్రాచలం బస్ సర్వీసు ఎంతో ఖర్చుతో కూడుకున్నదని,ఆర్టీసీకి ఆదాయం రానందున సర్వీసును నిలుపుదల చేశామని తెలిపారు. త్వరలోనే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టైమింగ్స్ ను మార్చి ఉదయం,సాయంత్రం కూడా బస్ సర్వీసును పునరుద్ధరిస్తామని అన్నారు.

# విశాఖ నా సొంతూరు.

- బుట్ట బొమ్మ సాంగ్ నా జీవితంలో మర్చిపోలేను.
- నేను అభిమానించే నటుడు అల్లు అర్జున్ ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం నవంబర్ 08. :** బుట్ట బొమ్మ బుట్ట బొమ్మ పాట ద్వారా ఎందరో అభిమానులు సంపాదించుకున్నప్రముఖ సింగర్ అర్మాన్ మాలిక్ శ్రేయస్ లైవ్ అర్మాన్ మాలిక్ మ్యూజికల్ నైట్ పేరుతో నిర్వహిస్తున్న షో లో విశాఖలో పాల్గొనడం తనకు ఎంతగానో ఆనం దంగా ఉందన్నారు ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్.. ఎంవిపి గాదిరాజు ప్యాలెస్ లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రత్యేకంగా పాల్గొని మాట్లాడారూ, ఆదివారం సాయం త్రం 6 గంటలకు రిషికొండలోని హోటల్ రెడిసన్ బ్లూ లో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్న ట్టు పేర్కొన్నారు సుమారు ఇప్పటివరకు 350 పైగా హిందీ తెలుగు తమిళ్ బెంగాలీ కన్నడ భాషలో సూపర్ హిట్ సాంగ్స్ పాడినట్టు తెలిపారు .. బుట్ట బొమ్మ సాంగ్ అంటే తనకు ఎంతో ఇష్టమని అల్లు అర్జున్ నటన దానికి ఎంత ఇష్టమని పేర్కొన్నారు తెలుగులో సుమా రు 40 పాటలు పైగా పాడినట్టు వివరించారు విశాఖ అంటే తనకు ఎంతగానో ఇష్టమని అభిమానుల కోరిక మేరకు విశాఖలో మ్యూజి కల్ నైట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు తమ అమ్మ అమ్మ సొంతూరు విశాఖ అని. మొదటి సారి వైజాగ్ లో పర్ఫామెన్స్ చేస్తున్న అంటూ భావోద్వేగానికి గురయ్యారు.. విశాఖ చూడగానే ఎంతో ప్రశాంత లభించిందని వైజాగ్ దిగగానే మా అమ్మకి ఒకటే చెప్పా విశాఖలో ఇల్లు కొను కుందాం అని చెప్పానన్నారు..
ఈ సందర్భంగా అలా వైకుంతపురం చిత్రంలోని బుట్ట బొమ్మ బుట్ట బొమ్మ తొలిప్రేమ చిత్రం నిన్నిలా సాంగ్ పాడి అలరించారు..

# కార్తీకదీపం వెలిగిస్తే జన్మజన్మ పాపాలు నశిస్తాయి

- మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం నవంబర్ 8:** కార్తీక మాసంలో కార్తీకదీపం వెలిగిస్తే జన్మజన్మల పాపాలు నశిస్తాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఎంవిపి కాలనీ ఏఎస్ రాజా కాలేజీ గ్రౌండ్ లో ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస కార్తీక దీపం ప్రత్యేక పూజ కార్యక్రమానికి విశాఖ పార్లమెంటు సభ్యులు భరత్, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై కార్తీక దీపం మహోత్సవంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక దీపం మహోత్సవం కార్యక్రమానికి హాజరవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఇటువంటి బహుత్రా కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజల్లో భక్తి ప్రభలుతుందని తెలిపారు. కార్తీక మాసంలో స్నాన జప పూజలు ఉపవాస వ్రతాలు దీపాలు వెలిగించడం వనభోజనం మొదలైన కార్యక్రమాలు చేయడం ద్వారా జన్మజన్మ పాపాలు నశించి పుణ్య ఫలం లభిస్తుందని తెలిపారు. కార్తీక మాసానికి సమానమైన మాసం ఇంకోటి లేదని శివునికి ప్రీతి ప్రాయమైన మాసం కార్తీకమాసం అని ఈ నెల అంతా ఎంతో మంది భక్తులు శివాలయాలలో ద్వీపాలు వెలిగించి దీపారాధన చేస్తారని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి హాజరవ్వడం నా పూర్వజన్మ సుకృతం అని ఆమె పేర్కొన్నారు.

# ముంచంగిపుట్టులో వైసిపి ఆత్మీయ సమ్మేళన సన్మానసభ





**ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్ పర్సన్ కు ఘన సన్మానం**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 08.** 2024 సార్వత్రిక ఎన్నికల్లో అరకు ఎంపీ డాక్టర్ తనూజరాణి, ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కు ఆత్మీయ సమ్మేళన సన్మాన సభ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి పద్మారావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళ సన్మాన సభ కార్యక్రమంలో అరకు ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..సార్వత్రిక ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు పార్టీముఖ్య నేతలు కార్యకర్తలు సమిష్టితో మాగెలుపుకు ఎంతో కృషిచేసి గెలిపించాలన్నారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తమకు సంప్రదించాలని భరోస నిచ్చారు. దొంగ హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచి ముఖం చాటారని, ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని వైసీపీ సోషల్ మీడియాకు అక్రమ అరెస్టులు తగదని వారు మండిపడ్డారు. రైతులకు విద్యార్థులకు, రైతు భరోసా విద్యా దీవెన అమ్మ ఒడి, ఫీజు రియంబర్స్మెంట్స్, ఆసరా, వంటి అనేక పథకాలు అమలులో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వం పై వారు దుయ్యబట్టారు. గిరిజన ప్రాంతానికి వెన్నెముక్క లాంటి జిఓ నెంబర్ 3ను పునరుద్ధరణకు కృషీ చేయాలనీ, 1/70 చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గిరిజన ప్రాంత ప్రజల మీద ఉన్న ప్రేమతో సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తే సుప్రీం కోర్టు కొట్టి వేసిందని, రెండు మూడు దఫాలుగా సుప్రీంకోర్టులో జీఓ నెంబర్ 3 ను పునరుద్దించాలని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారన్నారు. గత పార్లమెంటు సమావేశంలో భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి వద్ద జీవో నెంబర్ 3ను పునరుద్దించాలని నివేదిక సమర్పించామని అరకు పార్లమెంట్ సభ్యులు గుమ్మా తనుజరాణి అన్నారు. పార్లమెంట్ సమావేశంలో సైతం జీవో నెంబర్ 3 కోసం చర్చ మొదలు పెట్టింది వైసీపీ ఎంపీ అని ఆమె గుర్తు చేశారు. ఎన్ని రకాలుగా కార్యక్రమాలు చేసినా కూటమి ప్రభుత్వం జీఓ నెంబర్ 3 కోసం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం హామీల అమలులో దృష్టి సారించాలన్నారు. అనంతరం వైసీపీ శ్రేణులు ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి,ఎంపిపి అరిసెల సీతమ్మ, వైస్ ఎంపిపి భాగ్యవతి, అనంతగిరి ఎంపీపీ నీలవేణి, వైసిపి సర్పంచ్ లు, ఎంపిటిసిలు, ముఖ్య నేతలు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా సెయింట్ ఆన్స్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు






**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 08) :** నర్సీపట్నం పెద్దబొడ్డేపల్లి సెయింట్ ఆన్స్ స్కూల్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ 25 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. 25 ఏళ్ల క్రితం 53 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ ఎంతోమంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించిందని ప్రశంసించారు. స్కూల్ టీచర్లు ఎంత కమిట్మెంట్తో విద్యాబోధన చేస్తునారో, అదే కమిట్మెంట్తో తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు ఇంట్లో మొబైల్ వాడకం నిర్దిష్ట సమయానికి మాత్రమే పరిమితం చేయాలని సూచించారు. మొబైల్ మరియు టీవీ ఉపయోగం విజ్ఞానానికి తోడ్పడినా, వాటి వల్ల ఇతర దుష్ప్రభావాలు కూడా ఉంటాయని హితవు పలికారు. పిల్లలను ఎప్పుడూ ఎదుటివారితో పోల్చవద్దని, ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక నైపుణ్యం ఉండి ఉంటుంది, ఆ నైపుణ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించాలని చెప్పారు. చాలా కాలం తరువాత తన తల్లి తో కలిసి ఒకే వేదికపై పాల్గొనడం చాలా సంతోషం కలిగించిందని విజయ్ అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలనే సూత్రాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ అగష్యాన్ మేరీ, ప్రిన్సిపల్ ఎమ్ రజిల, వైస్ ప్రిన్సిపల్ విజ్జి, 10వ వార్డ్ కౌన్సిలర్ రాజులనాయుడు, 12వ వార్డ్ టీడీపీ ప్రెసిడెంట్ దేవాడ త్రినాధ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మంగిలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ మొక్కుబడిగా దర్శనము

నిర్లక్ష్యం వహిస్తున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 8:-** చింతపల్లి మండలంలో కొమ్మంగి పంచాయతీ కేంద్రంలో గతంలో వేసిన సెల్ వన్ టవర్ అంతంత మాత్రమే పనిచేసేది. రెండేళ్ల నుంచి అది పూర్తిగా పనిచేయడం మానేసింది. సెల్ వన్ టవర్ కేవలం గ్రామానికి కేవలం దిష్టిబొమ్మ మాత్రమే. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి,సమాచార వ్యవస్థ, ఉంటే ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయటం లేదు. ఈ బిఎస్ఎన్ఎల్ టవర్ పై రెండు పంచాయతీలకు చెందిన అనేక గ్రామాలు, ప్రభుత్వ పథకాలు, స్థానిక సచివాలయాలకు వెళ్లి చూసుకోవడానికి ఇంటర్నెట్ మీద ఆధారపడి ఉంటుంది .ఎన్ని మార్లు బిఎస్ఎన్ఎల్ఎల్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని, గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి తమ గ్రామానికి సెల్ వన్ సేవలు పూర్తిస్థాయిలో అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేదా తమ గ్రామంలో దిష్టిబొమ్మలా ఉన్న సెల్ వన్ టవర్ ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**కుక్కునూరు,పెన్ పవర్,నవంబర్ 8:**చెప్పింది వినకపోతే చెడంగ చూడటం పెద్దలు చెప్పిన మాట.అదే రీతిలో హెచ్చరికలు పాటించకపోతే కేసులు తప్పవు అనేది పోలీసుల మాట.కుక్కునూరు మండలంలో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయని సిఐ రమేష్ బాబు పలుమార్లు హెచ్చరించినా కొందరు అదేమి పట్టనట్టు ఉంటున్నారు. సీతయ్య సినిమాలో డైలాగ్ లాగ అక్రమంలో దొరికితే ఎవరి మాట వినడు ఈ పోలీస్.మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో పేకాట స్థావరాలపై కుక్కునూరు సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులు పట్టుబడగా వారి వద్ద నుంచి రూ.19700 లను స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు.మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని సిఐ రమేష్ బాబు హెచ్చరించారు.

## దొంగతనాలు జరగకుండా పటిష్టమైన నిఘా

- సిఐ చైతన్య కృష్ణ
- ముద్దాయి అరెస్ట్ ఐదు లక్షల విలువైన సొత్తు స్వాధీనం



**కాకినాడ, పెన్ పవర్ నవంబర్ 8 :** ప్రజలు ఇల్లు వదలి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా తాళం కప్పలు బయటకు కనిపించకుండా వెయ్యాలని కాకినాడ రూరల్ సీఐ డిఎస్ చైతన్య కృష్ణ ప్రజలకు సూచించారు. శుక్రవారం కాకినాడ రూరల్ ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో సిఐ చైతన్య కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దొంగతనాలు జరగకుండా పటిష్టమైన నిఘా పెట్టామన్నారు. ఇటీవల కాలంలో దొంగతనానికి పాల్పడుతున్న పాత నేరస్తుడు బత్తుల లక్ష్మణరావును తూరంగి రోడ్డు బాలయోగి సెంటర్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు ఐదు లక్షలు విలువ చేసే 59 గ్రాములు బంగారం,1189 గ్రాములు వెండిని ముద్దాయి దగ్గర నుండి రికవరీ చేసామని తెలిపారు.ముద్దాయిని రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.ఈ సమావేశంలో ఇంద్రపాలెం ఎస్సై కే వీరబాబు, క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూకే లో ఏపీఎస్సిహెచ్ఇ నిపుణుల కమిటీ సమావేశం



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 8 :**జేఎన్టీయూకే ప్రాంగణంలో శుక్రవారం విసీ కాన్ఫరెన్స్ హాలు లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ( ఎన్ఐఆర్ఎఫ్ ) లో జెఎన్టిటియుకె మెరుగైన ర్యాంకు సాధించేందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నియమించిన నిపుణుల కమిటీ యూనివర్సిటీ అధికారులతో సమావేశమైంది. జేఎన్టీయూకే ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ డైరెక్టర్ ప్రొ ఎంహెచ్ఎం . కృష్ణప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్ మురళీకృష్ణ , రెక్టార్ ప్రొ.కెవి . రమణ , ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ , ఓఎస్ఓ ప్రొ.డి. కోటేశ్వరరావు , నిపుణుల కమిటీ అన్నా యూనివర్శిటీ డైరెక్టర్ ప్రొ . గుణ శేఖరన్ , నేల్లూరులోని విట్ డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకింగ్స్ ప్రొ . మురుగన్ , జెఎన్ యుకె యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు .

ఈ సందర్యంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎ . మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పనితీరును మెరుగు పరచి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో మొదటి 10 స్థానాలలో నిలిచేలా చేయాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ( ఏపి ఎస్ సి హెచ్ ఈ) ప్రతీ విశ్వవిద్యాలయానికి నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.జెఎన్టియుకె యూనివర్సటీకి అన్నా యూనివర్శిటీ ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ .గుణశేఖరన్,నేల్లూరులోని విట్ డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకింగ్స్ ప్రొ . మురుగన్ లతో కూడిన కమిటీని నియమించిందన్నారు .జెఎన్టియుకె యూనివర్శిటీ ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్స్ లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు యూనివర్శిటీలోని రెగ్యులర్ అధ్యాపకులకు పూర్తిస్థాయి రీసెర్చ్ స్కాలర్స్ ను కేటాయిస్తామన్నారు.విదేశీ విద్యార్థుల ప్రవేశాలను మెరుగుపర్చేందుకు ఎంటెక్ , పీహెచ్డి వంటి ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులను మరింత ప్రోత్సహిస్తామని,ఫ్యాకల్టీ స్టూడెంట్ రేషియోను పెంచేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్ ఐ ఆర్ ఎఫ్ లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు గాను యూనివర్సిటీ నుండి డెడికేటెడ్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు .ఆనంతరం ప్రొ . గుణశేఖరన్ , ప్రొ . మురుగన్లు యూనివర్శిటీ డైరెక్టర్లు అధికారులతో సమావేశమై ఎన్ఐఆర్ఎఫ్ ఉత్తమ ర్యాంకు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు . తదుపరి యుసిఇకెలోని మౌలిక సదుపాయాల కల్పన , వసతులను,ఇంజనీరింగ్ విభాగాలను,ప్రయోగశాలలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్ర , ప్రొ.జి. యేసురత్నం, అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ.పి.ఎం.ప్రసాద్, లీగల్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ.ఎన్.బాలాజీ, ఎస్ఎంఎస్ డైరెక్టర్ ప్రొ.వి.కృష్ణమోహన్ , ఐటి , ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొ.ఏ.ఎస్.ఎస్.చక్రవర్తి,ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెట్ డైరక్టర్ ప్రొ.పి. సుబ్బారావు, ఎఫ్ డైరెక్టర్ ప్రొ.పి. యాతి , డబ్ల్యు డైరెక్టర్ ప్రొ.యం.వి. రత్నకుమారి , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ( పిజి ) ప్రొ హరిత , యుసిజకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎస్.మోహన్రావు , వైస్ ప్రిన్సిపాల్ ప్రొ .దీక్షితులు , ఐక్యూఎస్ కో -ఆర్డినేటర్ డా.ఆర్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ ఆలోచింప జేసిన సినిమా ' వంచన '






- చితాలయ ఐనాక్స్ లో చిత్ర యూనిట్ సందడి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ ,నవంబర్ 08. :**చండీ దుర్గ క్రియేషన్స్ పతాకం మీద నిర్మించిన వంచన సినిమా శుక్రవారం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో విడుదల చేశారు. ఈ సందర్భం గా చిత్ర యూనిట్ సభ్యులు విశాఖ సూర్యా బాగ్ లో గల చిత్రాలయ ఇనాక్స్ థియేటర్ లో సందడి చేసారు. ఈ సందర్భంగా వారు ప్రేక్ష కులతో కలిసి సినిమా వీక్షించారు. ఒక చర్చి ఫాస్టర్ హత్య నేపథ్యంలో ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సినిమా తెర కెక్కించారు. కార్ డ్రైవర్ హత్య చేశాడు అనుకునే క్రమంలో ఇదే కేసు వాదించిన ఒక యువ లాయర్ హంతకుడు కావడం అబ్బుర పరుస్తుంది. తన తండ్రి, చెల్లి ఆత్మహత్యకు కారణమయిన చర్చి ఫాస్టర్ ను తెలివిగా హత్య చేసి ఈ హత్య ను చెల్లిని వంచించిన కార్ డ్రైవర్ మీదకు వచ్చేలా ఆధారాలు పోలీసులకు దొరికేలా చేస్తాడు. సినిమా ప్రదర్శన అనంతరం విశాఖ పోలీసు కమిషనరేట్ లో ఏ ఎస్ ఐ గా పని చేస్తున్న ఎం.సూరి బాబు మాట్లాడుతూ, తన కుమారుడు ఉమా మహేష్ కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించారు అన్నారు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి తొలిరోజే మంచి స్పందన వచ్చింది అని శంతోషం వ్యక్తం చేశారు. కోటేశ్వర రావు పాత్రధారి వంకాయల దివాకర్ మాట్లాడుతూ, తాను గతంలో పలు షార్ట్ ఫిలిం లలో నటించాను అని గుర్తు చేశారు. తాను దర్శకుడికి ఆర్.కే.నాయుడు ద్వారా పరిచయం అయ్యి సినిమాలో మంచి పాత్ర ఇచ్చారు అని ధన్య వాదాలు తెలిపారు. కో డైరెక్టర్ నిరంజన్ సహకారంతో దర్శకుడు సినిమాను అద్భుతం గా తీశారు అని కొనియాడారు. హైదరాబాద్ లో సినిమా ప్రివ్యూ చూసిన కొందరు మిత్రులు అభినందనలు తెలిపారు అన్నారు. దర్శకుడు చిన్న వయసులోనే అత్యున్నత సాంకేతిక విలువలతో సినిమా బాగా తెరకెక్కించారు అన్నారు. చలం పాత్రధారి శ్రీనివాస్ మాట్లాడు తూ, తనను తాను వెండి తెర మీద చూసుకున్న ప్పుడు అంతులేని ఆనందం కలిగిందన్నారు. దర్శకుడు తనను వక బ్రదర్ గా చూసుకున్నారు అని ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రేక్షకులు మీడియాతో మాట్లాడుతూ, సినిమా ఆద్యంతం సస్పెన్స్ థ్రిల్లర్ గా సాగింది అన్నారు. విజేత్ కృష్ణ వీనుల విందుగా సంగీతం అందించారు అన్నారు. ముఖ్యంగా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదిరిపోయే రేంజిలో వుందని శంతోషం వ్యక్తం చేశారు. దర్శకుడు ఉమా మహేష్ మంచి కథ, కథనం అందించారు అని కొనియాడారు. చిత్ర నటులు అందరూ వారి పాత్రల్లో జీవించా రు అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినిమా నటులు అప్పల రాజు, తనూజ, ఎం.టి.రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సినిమా సీ ఎం.ఆర్ ఐనాక్స్ తదితర థియేటర్లు లో విడుదల చేసారు.

# కార్తీక దీపోత్సవం ఆధ్యాత్మికత ను పెంపొందిస్తాయి. - ఎం.పీ భరత్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 8 :**

విశాఖపట్నం ఏ.ఎస్.ఆర్ గ్రౌండ్స్ లో ఈటీవీ వారు ఘనంగా నిర్వహించిన కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంటు సభ్య లు భరత్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, "కార్తీక మాసంలో నిర్వహించే ఇలాంటి సామూహిక దీపోత్సవాలు ప్రజలలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి. అలాగే, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, సఖ్యతను ప్రోత్సహిస్తాయి" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ,విశాఖ పార్లమెంట్ టీ.డీ.పీ అధ్యక్షులు గండి బాబ్జీ పాల్గొన్నారు.



# చేంజ్ ఆఫ్ ల్యాండ్ పేరుతో ప్రభుత్వ భూమిని కాజేసిన మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి

- సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 8 :**చేంజ్ ఆఫ్ ల్యాండ్ పేరుతో సుమారు రూ. వంద కోట్లు విలువ చేసే స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు భూమి దోపిడీకి తెర లేపడం జరిగిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు. బ్యాంకు పేటలో ఉన్న సత్తి గోపాలకృష్ణారెడ్డికు చెందిన స్థలంలో గృహ నిర్మాణ పేరుతో ఈ స్థలానికి బదులు శ్రీవిద్య కాలనీలో స్థలాన్ని ఇచ్చే విధంగా అక్కడ స్థలాన్ని తీసుకోవడంతో పాటు మున్సిపాలిటీకి అందజేయవలసిన స్థలాన్ని ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు కబ్జా చేయడం జరిగిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడలో బ్యాంకు పేట, శ్రీవిద్య కాలనీ ఎమ్మెల్యే కొండబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సుమారు రూ. 100 కోట్లు విలువ చేసే స్థలాన్ని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు కాజేసారని, వారంపూడి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరేలా బ్యాంకుపేటలో ఉన్న సత్తి గోపాలకృష్ణ రెడ్డి పేరు మీద ఉన్న స్థలంలో పేదలకు గృహాలు నిర్మాణం పేరుతో సత్తి గోపాలకృష్ణారెడ్డికి చెందిన రాగంపేట స్థలానికి బదులు శ్రీవిద్య కాలనీలో తలం ఇచ్చే విధంగా జీవో తీసుకువచ్చి విలువైన ప్రభుత్వ భూమిని కాజేసి దోచుకోవడం జరిగిందని, రాగంపేటలో ఉన్న స్థలంలో గృహాలు నిర్మించకుండా నేటికీ ప్రభుత్వానికి అందచేయకుండా ఆట స్థలాలుగా మార్చి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని, చేంజ్ ఆఫ్ ల్యాండ్ పేరుతో కాజేసిన చేసిన శ్రీవిద్య కాలనీ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందగా,




రాగంపేట ప్రాంతం మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, పేద ప్రజలకు ఇళ్ళు కట్టే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, బంగారు సూర్యావతి సత్యనారాయణ, పొంగా బుజ్జి, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, ఒమ్మి బాలాజీ, ఆమన్ జైన్, రిక్కా లక్ష్మి, కోడూరి పెద్ద, రెడ్డనం సత్తిబాబు, పందిరి బాబీ, అమలకంటి బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# బూమ్ రాంగ్ అవుతున్న చెవిరెడ్డి వ్యూహాలు

**తిరుపతి, నవంబర్ 8, పెన్ పవర్:** మాజీ మంత్రి గల్లా అరుణ కూమారి అనుచరుడిగా రాజకీయ జీవితం ప్రారంభించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనదైన శైలిలో చంద్రగిరి నియోజకవర్గంలో రాజకీయం నడిపారు.. విభజించి పాలించే పద్ధతితో హడావుడి చేశారు . అందితే జుట్టు అందకపోతే కాళ్లు అన్న టైపులో ఆయన వ్యవహారం నడిచింది. జగన్ హయాంలో ఆర్థికంగా కూడా బలోపేతం అయ్యారు. ఏపీ, తెలంగాణల్లో వైసీపీ, బీఆర్ఎస్ నేతలకు ఆప్తుడిగా వ్యవహరించాడు. సోషల్ మీడియాలో సొంత వ్యవస్థ ఏర్పాటు చేసుకుని సర్వేల పేరుతో రెండు పార్టీల అధోగతికి కారణమైన లీడర్ ఆయనవైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తాను అనుకున్నది అనుకున్నట్లు చేసిన చేవిరెడ్డికి .. అధికారం కోల్పోవడంతో బ్యాడ్ టైమ్ స్టార్ అయిందన్న టాక్ నడుస్తుంది. దానికి తగ్గట్లే సోషల్ మీడియా వేదికగా ఆయన వేస్తున్న రాజకీయ ఎత్తుగడలు ఇప్పుడు బూమరాంగ్ అవుతున్నాయి . అసలక్కడ ఏమీ లేకుండానే.. కూటమి ప్రభుత్వ పాలనలో ఏదో జరిగిపోతుంది, బ్రహ్మాండం బద్దలు అయిపోతుందన్నట్లు ఆయన టీమ్ పెడుతున్న పోస్టులు ఆయనకే రివర్స్ అవుతూ సొంత పార్టీలో కూడా పరువు పోగొట్టుకుంటున్నారు.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తన కార్యకర్తల మీద దాడులు జరుగుతున్నాయి అంటూ తన టీమ్‌తో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించారు. అయితే ఎక్కడా ఎలాంటి అలికిడి లేకపోవడంతో సైలెంట్ అయ్యారు. మరోవైపు జిల్లాలోని ఎమ్మెల్యేల కుటుంబ సభ్యుల పెత్తనం ఎక్కువైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించారు. చివరకు దానికి సంబంధించి సోషల్ మీడియా అడ్మిన్ ల మీద కేసులు నమోదయ్యే పరిస్థితి వచ్చింది.తాజాగా చంద్రగిరి నియోజకవర్గంలో వైసీపీ హయాంలో నియమితులై ఇప్పటికీ పనిచేస్తున్న అధికారుల బదిలీలు జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో తన వాడంటూ ఒక్కరు కూడా నియోజకవర్గంలో లేకపోవడంతో చెవి రెడ్డి ఇబ్బంది పడిపోతున్నారంట. దాంతో పాటు ఓటర్ల జాబితాకు సంబంధించిన కేసుతో పాటు తుడా నిధుల దుర్వినియోగంపై జరుగుతున్న విచారణలు కూడా తలనొప్పిగా మారుతున్నాయి . నకిలీ ఓటర్ల నమోదు కేసుపై సిఐడి విచారణ జరుగుతుంది.ఓటర్ల జాబితా అవకతవకల్లో చెవిరెడ్డికి సహకరించిన అధికారులను ప్రభుత్వం పక్కన పెట్టింది. సీఐడీ విచారణతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న వారంతా.. మీ వల్ల మేము ఇబ్బంది పడుతున్నామంటూ చెవిరెడ్డి చుట్టూ తిరుగుతూ మొత్తుకుంటున్నారంట. వాళ్లంతా అప్రూవర్లుగా మారితే తన పరిస్థితి ఏంటని టెన్షన్ పడిపోతున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కి తెరలేపుతున్నట్లు కనిపిస్తున్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టడానికి, ముఖ్యంగా ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబాన్ని టార్గెట్‌గా చేసుకొని సోషల్ మీడియాలో రాజకీయం మొదలు పెట్టారు.ఎర్రవారిపాలెం మండలంలో మైనర్ బాలిక పై అత్యాచారం జరిగిందని హడావిడి చేశారు. పదో తరగతి విద్యార్థిని పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా ఏదో గొడవ జరిగితే ఆ అమ్మాయిపై అత్యాచారం జరిగిందని వైసీపీ సోషల్ మీడియా తెగ హడావుడి చేసింది. చెవిరెడ్డికి చెందిన వైసిపి సోషల్ మీడియాలో ఆ అసత్య ప్రచారం మొదలవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒకింత కలకలం రేగింది. సుప్రీంకోర్టు ఆదేశాల



మేరకు ఏదైనా దుర్ఘటనలు జరిగితే మైనర్ బాలిక సంబంధించిన ఫోటోలు గాని వీడియోలు గాని బహిర్గతం చేయకూడదు.అయితే చెవి రెడ్డికి సంబంధించిన సోషల్ మీడియాలో ఎర్రవారిపాలెం కు చెందిన బాలిక వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేశారు. అమ్మాయిపై అత్యాచారం జరిగిపోయిందంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.. ఈ నేపథ్యంలో రుయా ఆసుపత్రికి లో అమ్మాయికి వైద్య పరీక్షలు నిర్వహిస్తే ఎలాంటి అత్యాచారం జరగలేదు.. కేవలం దాడి మాత్రమే జరిగిందని నిర్ధారించారు. అయితే అప్పటికే పెద్ద సంఖ్యలో వైసీపీనేతలు ఆస్పత్రి వద్ద చేరుకొని హడావిడి చేశారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి, తిరుపతి ఇన్చార్జి భూమన అభినయ్ రెడ్డి ,మాజీమంత్రి రోజా, చెవిరెడ్డి చిన్న కుమారుడు దగ్గరుండి వ్యవహారాన్ని నడిపించారు.అమ్మాయిని పరామర్శించిన వీడియోలను తెగ ఫోకస్ చేసుకున్నారు. అయితే ఎస్పీతో పాటు ప్రజా సంఘాలు వైసిపి తీరును తప్పు బట్టాయి. ఎస్పీ అయితే సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ యావత్తు తతంగానికి చెవిరెడ్డి టీమ్ సోషల్ మీడియాలో ప్రదర్శించిన అత్యుత్సాహమే కారణమని చివరికి తేలడంతో వైసీపీ పెద్దలు ఆయన్ని చీవాట్లు పెట్టారంట. హడావుడిగా ఆందోళన పేరుతో రోడ్డెక్కిన వైసీపీ నేతలు కూడా చెవిరెడ్డి నిర్వాకంపై చిర్రుబుర్రులాడారంట. అది ముందే ఎక్స్‌పెక్ట్ చేశారేమో చెవిరెడ్డి మాత్రం ఆ తతంగం నడిచినప్పుడు రుయా అసుపత్రి చుట్టుపక్కలకు కూడా రాలేదు.

# చిన్నారులపై దాడులు ఆగేదెన్నడు...

**కాకినాడ, నవంబర్ 8, పెన్ పవర్:** ఏపీలో మహిళలపై రోజురోజుకు అకృత్యాలు పెరిగిపోతున్నాయి. అడ్డూ, అదుపు లేకుండా ప్రతిరోజు ఎక్కడో ఓ చోట అత్యాచారాలు చోటు చేసుకుంటున్నాయి. వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తీసుకొచ్చినా.. వారిపై అఘాయిత్యాలు ఆగడం లేదు. స్త్రీలు ఒంటరిగా కనిపిస్తే చాలు లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ఒక ఘటన మరవక ముందే మరో ఘటన జరుగుతుండటం ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.మొన్న చిత్తూరు జిల్లాలో మూడేళ్ల చిన్నారిపై హత్యాచారం ఘటన మరవక ముందే నెల్లూరులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆరో తరగతి బాలికపై ఆటో డ్రైవర్ లైంగిక దాడి ఘటన సంచలనంగా మారింది. చాక్లెట్లు, తినుబండారాలు కొనిస్తూ, రీల్స్ చేపిస్తానని బాలికకు దగ్గరై.. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు ఓ కామాంధుడు. బాలిక తల్లి ఫిర్యాదుతో ఆటో డ్రైవర్ ఆలీపై ఫోక్సో కేసు నమోదు చేశారు నవాబుపేట పోలీసులు.ఏపీలో ఇటీవల చోటు చేసుకుంటున్న ఘటనలు ప్రభుత్వానికి, పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎప్పుడు ఏ నిమిషం ఎలాంటి వార్త వినాల్సివస్తుందోనన్న భయం మొదలైంది. ఇంటి ముందు ఆడుకునే చిన్నారుల నుంచి పండు ముసలివాళ్ల వరకు ఆగడాలు ఆగడం లేదు. ఇలాగే గత నెల కామాంధుల చేతిలో ఓ మహిళ బలైంది. బతుకుదెరువుకోసం పొట్ట చేతపట్టుకుని వచ్చిన అమాయకురాలిని దుర్మార్గులు దారుణంగా అత్యాచారం చేసి హతమార్చారు. ఈ ఘటనతో కూలీకి వెళ్లే మహిళలలు పనికి వెళ్లాలంటే వణుకు పుట్టించేలా చేసింది.ఇక స్కూల్ కు వెళ్లాల్సిన పిల్లల విషయంలో కూడా అభద్రత భావం ఏర్పడింది. ఏ వైపు నుంచి ఏ రాక్షసుడు వచ్చి కాటేస్తాడో అన్న టెన్షన్ మొదలైంది. మరోవైపు ఈ అత్యాచారాల ఘటనలు పొలిటికల్ సర్కిల్ లో హాట్ టాపిక్ గా మారాయి. వరుస ఘటనలతో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైసీపీ నాయకులు చంద్రబాబు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి మహిళలపై జరిగిన అఘాయిత్యాలు లెక్కలతో సహా వైసీపీ బయటపెట్టింది.శాంతిభద్రతలను గాలికి వదిలేశారని.. రాష్ట్రంలో వరుసగా చిన్నారులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతుంటే కనీసం వారి గోడు వినే ఓపిక కూడా ఈ ప్రభుత్వానికి లేదని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. మరోవైపు వారి మాటలకు అదే రేంజ్ లో కౌంటర్ ఇస్తోంది అధికారపక్షం. గత పాలనలతో ఇంతకన్న ఎక్కువగానే ఘటనలు జరిగాయని చిట్టా విప్పుతోంది. పొలిటికల్ వాదనలు పక్కకు పెట్టి.. మాకు న్యాయం చేయండి మాహాప్రభో అని మొత్తుకుంటున్నారు బాధితులు, వారి కుటుంబాలు.ఇలా వరుస అత్యాచారం లాంటి భయంకరమైన, దారుణమైన ఘటనలు మహిళలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఖాళీ ప్రదేశాలు, నిర్మానుష్యమైన ప్రాంతాలు, రోడ్లపై.. పోలీసులు మరింత ఫోకస్ పెట్టాలి కోరుతున్నారు మహిళలు. గస్తీ పెంచడంతో పాటు నేరస్థులకు కఠిన శిక్షలు వేయడం ద్వారా కొంతమేర మహిళలపై నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చని చెబుతున్నారు. అంతే కాకుండా మహిళలపై దారుణమైన నేరాలకు పాల్పడేవారికి.. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన శిక్ష పడేలా చూడాలని కోరుతున్నారు.

# పాలిటిక్స్ లో పవన్ పంథా


**విజయవాడ, నవంబర్ 8, పెన్ పవర్:** ఆయన భగభగమండే భగత్‌సింగ్. తప్పు జరిగితే నిలదీసే వకీల్ సాబ్. జనం తరపున గళమై వాయిస్ వినిపించే జనసేనాని. ఇలా సినిమాల్లో అయినా.. పాలిటిక్స్‌లో అయినా పవన్ పంథానే సెపరేటు. ఆయన ఆలోచనా విధానం అంతకన్నా వేరు. జనం మెచ్చిన నేతగా ఉండాలనేదే ఆయన అభిమతం. అందుకే పదవిలో ఉన్నా లేకపోయినా.. జనసేనానిది జనం గొంతె. ఏపీ ప్రభుత్వంలో కీలక పోస్ట్‌లో ఉన్నా..తన వైఖరిని మాత్రం మార్చుకోవడం లేదు పవన్. పదవి ఉంటే పెదవులు మూసుకుపోతాయి. రాజకీయాల్లో ఇదో నానుడి ఉంది. అపోజిషన్ లో ఉన్నప్పుడు అందరూ మాట్లాడుతారు. పవర్ లో ఉన్నప్పుడు కూడా ప్రజా సమస్యలపై గళమెత్తే వారికే ఓ రేంజ్ ఉంటుంది. అలా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ పొలిటికల్ మిస్సైల్. ఆయన రూటు సెపరేటు. పంథా వేరు. ప్రణాళిక వేరు. అపోజిషన్ లో ఉన్నప్పుడే కాదు..ఇప్పుడు అధికారంలో ఉన్నా..తాను ఉన్నత పదవిలో కొనసాగుతున్నా.. తప్పు అనిపిస్తే సెకండ్ థాట్ లేకుండా పబ్లిక్ గానే చెప్పేస్తున్నారు. జనం మెచ్చిన సేనాని అయిన జనసేనాని బిగ్ వాయిస్ వినిపిస్తుండటం హాట్ టాపిక్ అవుతోంది. హిందుత్వం మీద ఆయన తీసుకున్న స్టాండ్.. వరుసగా ఆయన చేస్తున్న కామెంట్స్‌పై ఎన్నో చర్చలు జరుగుతున్నాయి. అవేవీ ఆయనకు అవసరం లేదు. తానెప్పుడు జనానికి సేనానిగా ఉండాలనేదే పవన్ ఆలోచన.పవన్ దూకుడు ఓ రకంగా హాట్ టాపిక్‌గా మారింది. పిఠాపురం సభలో ఆయన చేసిన కామెంట్స్ ఏకంగా సొంత ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా ఉన్నాయనే విమర్శలు తెరమీదకు వచ్చాయి. అయితే అధికారుల తీరు నచ్చకే పవన్ అలా మాట్లాడారట. ఏదైనా ఇష్యూపై మంత్రులు ఉన్నతాధికారులకు కాల్ చేస్తే కిందిస్థాయి అధికారులకు చెప్తామంటూ లైట్ తీసుకుంటున్నారట. ఇదే పవన్‌కు ఆగ్రహం తెప్పించిందని.. అందుకే ఓపెన్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చారంటున్నారు. కూటమిలో కుంపటి లేదు.. పవన్‌లో అసంతృప్తి లేదు..తన దృష్టికి వచ్చి ఆవేదన కలిగించిన అంశాలపైనే పవన్ మాట్లాడారని అంటున్నారు.జనసేన అధినేత వరసగా రెండు సభలలో పాత జనసేనానిని గుర్తుకు వచ్చేలా బిగ్ సౌండ్ చేశారు. తొక్కి పట్టి నార తీస్తానంటూ ఏలూరు సభలో విపక్షాలకు గట్టి వార్నింగ్ ఇచ్చేశారు. ఇక లేటెస్ట్ గా పిఠాపురం సభలో స్వపక్షంలోనే విపక్షం అన్నట్లుగా పవన్ మాట్లాడినట్లు చర్చ జరుగుతోంది. లా అండ్ ఆర్డర్ విషయంలో పవన్ గర్జించిన తీరులో చాలా మ్యాటర్ ఉందని అంటున్నారు. తప్పు జరిగితే సొంత ప్రభుత్వం అయినా చూడను



అన్న సంకేతాన్ని జనంలోకి పంపించినట్లు స్పష్టం అవుతోంది. సేమ్ టైమ్ అక్కడక్కడ పొరపాట్లు జరుగుతున్నాయని.. ప్రభుత్వ పెద్దలను, మంత్రులను అలర్ట్ చేసే ఉద్దేశం కూడా కనిపిస్తుందంటున్నారు.ఆ మధ్య శ్రీవారి లడ్డూ ఇష్యూ సమయంలో కూడా పవన్ స్టాండ్ టాక్ ఆఫ్ ది కంట్రీ అయిపోయింది. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఉండాలని స్టేట్ మెంట్ ఇచ్చి హాట్ టాపిక్ అయ్యారు. ప్రాయశ్చిత దీక్ష చేసి..తిరుమల కొండ మీదకు కాలినడకన వెళ్లి అందరి దృష్టిని ఆకర్శించారు. ఇప్పటికీ రెగ్యులర్ గా సనాతన ధర్మం, హిందుత్వంపై స్పందిస్తూనే ఉన్నారు. ఇప్పుడు లేటెస్ట్ గా పబ్లిక్ మీటింగ్ లో అటు విపక్షాన్ని.. ఇటు స్వపక్షాన్ని అందరినీ కార్నర్ చేస్తూ బ్యాలెన్స్ చేస్తున్నారు. అయితే ఏది ఏమైనా చాలా కాలానికి పవన్ లో దూకుడు చూశామని జనసైనికులు హ్యాపీగా ఫీల్ అవుతున్నారు.ప్రభుత్వంలో కీలకంగా ఉన్నా పవన్ తమ తరఫున గొంతు విప్పుతున్నారని జనం అనుకుంటున్నారు. అపోజిషన్‌కు చాన్స్ ఇవ్వకుండా ప్రభుత్వంలోనే ప్రతిపక్షంగా ఉంటూ డ్యూయల్ రోల్ పోషించడం ద్వారా పవన్ వైసీపీకి ఝలక్ ఇచ్చారని కూడా అంటున్నారు. ఇక జగన్ కు, షర్మిలకు మధ్య జరుగుతున్న సరస్వతి పవర్ సంస్థ భూములపై రివ్యూ చేసి కూడా సంచలనం సృష్టించారు పవన్. సరస్వతి భూముల్లో అటవీ భూములు ఉన్నాయా అనే దానిపై ఆరా తీశారు. ఇది ఓ రకంగా వైసీపీని ఇరకాటంలో పెట్టింది. ఇలా విపక్షం..స్వపక్షం అనేం లేదు. తన దృష్టికి వచ్చిన ప్రతీ అంశంపై రియాక్ట్ అవుతూ వస్తున్నారు పవన్.మరోవైపు హిందుత్వ సేనానిగా ప్రొజెక్ట్ అవుతున్న పవన్ బీజేపీ పెద్దలతోనూ సఖ్యతతో మెలుగుతున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి సరస్వతి భూముల విషయంపై మాట్లాడినట్లు తెలుస్తోంది. అంతేకాదు త్వరలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రలో పవన్ బీజేపీ తరఫున ప్రచారం చేస్తారని తెలుస్తోంది. ఇలా పవన్ పంథా చాలా సెపరేట్‌గా ఉంటుంది.

## నిన్న రాష్ట్ర మంత్రి... ఇవాళ కేంద్ర మంత్రి

# బాబు క్లాస్



**విజయవాడ, నవంబర్ 8, పెన్ పవర్:** మొన్న రాష్ట్రమంత్రి సుభాష్‌కు క్లాస్ తీసుకున్న చంద్రబాబు నేడు రామ్మోహన్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలతో సంబంధం ఉన్న కార్యక్రమాలకు హాజరుకాకపోవడంపై సీరియస్. వేరే కార్యక్రమాలు ఉంటే వర్చువల్‌గానైనా రావాలని హితవు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఇవాళ సబ్‌స్టేషన్‌ను సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేందమంత్రి రామ్మోహన్ నాయుడు హాజరుకాలేదు. ఏం జరిగిందని ఆరా తీసిన చంద్రబాబు... ప్రజలతో సంబంధం ఉన్న కార్యక్రమాలకు డుమ్మాకొట్టడం మంచిది కాదని సూచించారు. సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్రమంత్రి, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు ఎక్కడ ఉన్నారని సీఎం చంద్రబాబు ఆరా తీశారు. విజయవాడలో వేరే కార్యక్రమం ఉందని అక్కడకు వెళ్లారని అధికారులు చెప్పారు. దీనిపై చంద్రబాబు కాస్త అసహనం వ్యక్తం చేశారు. నేరుగా ప్రజలతో సంబంధం ఉండే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు డమ్మా కొట్టడమేంటని ప్రశ్నించారు. వీలైనంత వరకు ఇలాంటి కార్యక్రమాలకు డుమ్మా కొట్టద్దని సూచించారు. వీలు కాకుంటే వర్చువల్‌గానైనా హాజరైతే మంచిదని హితవు పలికారు. ఈ మధ్య కాలంలో పాలనలో జరుగుతున్న లోటుపాట్లు సరిచేస్తూనే పార్టీ వ్యవహారాలపై కూడా చంద్రబాబు ఫోకస్డ్‌గా ఉంటున్నారు. ఎక్కడ ఎవరు ఏం పని చేస్తున్నారు ప్రజల్లో ఉంటున్నారా లేదా అని ఆరా తీస్తున్నారు. అందులో భాగంగానే మొన్నీ మధ్య మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు క్లాస్ తీసుకున్నారు. నమ్మి పదవులు ఇస్తే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం ఏంటని ప్రశ్నించారు. సభ్యత్వ నమోదు, పట్టభద్రుల ఎన్నికల్లో ఓట్ల నమోదు ప్రక్రియపై రివ్యూ చేపట్టిన సీఎం చంద్రబాబు... మంత్రి సుభాష్ నియోజకవర్గంలో తక్కువ అవ్వడంపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన ఆడియో వైరల్‌గా మారింది.

# మరాఠ ప్రచారానికి పవన్ కళ్యాణ్

**విజయవాడ, నవంబర్ 8, పెన్ పవర్:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు జాతీయ పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్డీయే మిత్రులను రంగంలోకి దించాలని ఆలోచన చేస్తోంది బీజేపీ. దీంతో కొంతైనా గట్టెక్కవచ్చని ఆలోచన చేస్తోంది బీజేపీ.రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువు ఉండరు. ఎప్పుడు.. ఎవరు.. ఎటువైపు మొగ్గు చూపుతారో తెలియని పరిస్థితి. దేశంలో ప్రధాన రాజకీయ పార్టీల చూపంతా మహరాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై పడ్డాయి.శివసేన, ఎన్సీపీని చీల్చిన బీజేపీ, కొన్నాళ్లు మహారాష్ట్రను తెర వెనుక నుంచి రూలింగ్ చేసింది. ఈ విషయాన్ని రాజకీయ నేతలు ఓపెన్‌గా చెబుతున్నారు. ఈ పీఠాన్ని ఎలాగైనా కాపాడుకోవాలని ఆలోచన చేస్తున్నారు కమలనాథులు.బుధవారం ఢిల్లీ వెళ్లిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేంద్ర మంత్రి అమిత్ షా దాదాపు గంటకు పైగా సమావేశమయ్యారు. ఇద్దరి మధ్య మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల గురించే ప్రధాన చర్చ జరిగిందని ఢిల్లీ పొలిటికల్ సమాచారం.మహారాష్ట్రలో తెలుగు ప్రజలు దాదాపు 40 నియోజకవర్గాల్లో ప్రభావితం చూపుతారట. ఈ క్రమంలో కూటమి నేతలు ప్రచారం చేస్తే బాగుంటుందని అమిత్ షా సూచన చేశారట. అందుకు పవన్ సానుకూలం గా స్పందించినట్టు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పవన్‌తోపాటు టీడీపీ నేతలు ఎవరైనా హాజరవుతారా? లేదా? అన్నది చూడాలి.సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో బీజేపీ తరపున మంత్రి నారా లోకేష్ ప్రచారం చేశారు. ఇప్పుడు ఆయన చేసే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ నుంచి స్టార్ క్యాంపెయినర్ సీఎం రేవంత్‌రెడ్డి రేపో మాపో ప్రచారంలోకి దిగబోతున్నారు.ముఖ్యంగా తెలుగు ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో రోడ్ షో, సభలకు హాజరుకావచ్చని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ లెక్కన మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ డిప్యూటీ సీఎం పవన్ అన్నట్లుగా ప్రచారం సాగవచ్చని అంటున్నారు కొందరు రాజకీయ విశ్లేషకులు.



# టీడీపీ ఆపరేషన్ గుడివాడ ...

**విజయవాడ, నవంబర్ 8, పెన్ పవర్:** గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకమైంది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ స్వస్థలమైన ఆ సెగ్మెంట్‌పై తిరిగి పట్టు సాధించిన టీడీపీ దాన్ని మరింత బిగించేందుకు సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. 1983లో ఎన్టీఆర్ గుడివాడ నుంచి గెలిచిన నాటి నుంచి మధ్యలో ఒక్క 1989 ఎన్నికలు మినహా 2009 వరకు అక్కడ టీడీపీ జెండానే ఎగురుతూ వచ్చింది. 2004 లో తొలిసారి టీడీపీ టికెట్ మీద ఎమ్మెల్యేగా గెలిచిన కొడాలి నాని 2009లో రెండోసారి కూడా తెలుగుదేశం ఎమ్మెల్యే గానే అసెంబ్లీలో అడుగుపెట్టారు. తర్వాత పార్టీ మారి టీడీపీ రెబల్ అవతారమెత్తారు. వైసీపీలో చేరి 2014, 2019 ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున వరుసగా గెలిచిన కొడాలి నాని.. గుడివాడ నాని అనిపించుకున్నారు.గుడివాడలో కొడాలి నాని తనదైన శైలిలో ముందుకు వెళ్లడం.. అంతే కాకుండా చంద్రబాబు, లోకేష్ టార్గెట్‌గా ప్రయోగించిన బూతుపురాణం టీడీపీ అధిష్టానానికి మింగుడుపడని వ్యవహారంగా మారింది. కొడాలి నాని అటు చంద్రబాబు, లోకేశ్‌లతో పాటు పవన్‌కళ్యాణ్‌లను వ్యక్తిగతం దూషిస్తూ, ప్రదర్శించిన దూకుడుతో తెలుగుదేశం పెద్దలు కూడా గుడివాడను సీరియస్‌గా తీసుకున్నారు. అక్కడ కొడాలిని ఓడించటం సాధ్యం కాదన్న పరిస్థితిని మార్చేసి ఆయన్ని ఓడించడం ద్వారా ఫస్ట్ టాస్క్ పూర్తి చేశారు.అయితే ఇక్కడితో ముగిసి పోలేదని తదుపరి లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లుగా తెలుస్తోంది. కొడాలి నానిని ఓడించడం కోసం కళ్ళు కాయల కాసేలా ఎదురుచూసి గత ఎన్నికల్లో ఆ లక్ష్యాన్ని సాధించింది టీడీపీ.. ఎమ్మెల్యేగా గెలిచిన ఎన్నారై వెనిగండ్ల రాము అండ్ టీం రెండేళ్ల పాటు చేసిన గ్రౌండ్ వర్క్‌తో పాటు వైసీపీ వ్యతిరేకత కూడా టీడీపీకి కలిసి వచ్చింది. కొడాలి నాని ఓడిపోవడంతో ప్రస్తుతం గుడివాడ వైసీపీ క్యాడర్ కూడా సైలెంట్ అయింది. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటికీ అప్పుడు వైసీపీ నుంచి గెలిచిన కొడాలి నాని వర్గం దూకుడుగానే వ్యవహరించింది.ఇప్పుడా పరిస్థితి గుడివాడలో కనపడటం లేదు. కొడాలి నాని కూడా గుడివాడలో ఎక్కువగా అందుబాటులో ఉండకపోవడంతో ఆయన వర్గంతో పాటు వైసీపీ క్యాడర్ డైలామాలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీలో కీలకంగా వ్యవహరించిన నియోజకవర్గ, మండల స్థాయి నేతలు టీడీపీ బాట పడుతున్నారు. ఆ క్రమంలో టీడీపీ నాయకత్వం కూడా గుడివాడలో వైసీపీనీ పూర్తిగా ఖాళీ చేయించడానికి ప్లాన్ చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. అందుకు గుడివాడ మున్సిపల్ ఎన్నికలు ముహూర్తంగా నిర్ణయించుకున్నట్లు లోకల్ గా పెద్ద చర్చ నడుస్తుంది.గతంలో అన్ని మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగినా కొన్ని న్యాయపరమైన చిక్కుల కారణంగా గుడివాడలో జరగలేదు. దీంతో రెండు లేదా మూడు నెలల్లో గుడివాడ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించే అవకాశముందంటున్నారు. ఆ ఎన్నికల్లోవైసీపీ తరఫున ఎవరు పోటీ చేయకుండా నోటిఫికేషన్ సమయానికి అంతా టీడీపీలో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటిదాకా మున్సిపల్ ఎన్నికలు కొడాలి నాని పర్యవేక్షణలో జరగగా ఈసారి ఆయన ఎంతవరకు యాక్టివ్ పార్ట్ తీసుకుంటారనేది చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ మళ్లీ ఆయన క్రియాశీలకంగా మారాలనుకున్నా.. వైసీపీని పూర్తిగా ఖాళీ చేయిస్తే ఆయనేమీ చేయలేరన్నది టీడీపీ స్కెచ్‌గా కనిపిస్తుంది. 20 ఏళ్ల తర్వాత కొడాలి నాని గుడివాడలో ఓడిపోవడంతో ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా పట్టు బిగించాలని టీడీపీ పక్కా స్కెచ్ గీస్తుందంటున్నారు. మరి గుడివాడలో కొడాలి నాని పొలిటికల్ ఫ్యూచర్ ఎలా ఉంటుందో చూడాలి.

# ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టు పాకిస్థాన్ వెళుతుందా? వెళ్లదా?... బీసీసీఐ నిర్ణయం ఇదే!

### పాక్‌లో పర్యటించబోమని పీసీబీకి తేల్చి చెప్పిన బీసీసీఐ

### భారత మ్యాచ్‌లు అన్నింటినీ దుబాయ్‌లోని నిర్వహించాలని కోరినట్టు సమాచారం

### భద్రతా కారణాలను పీసీబీ దృష్టికి తీసుకెళ్లిన బీసీసీఐ




**హైదరాబాద్ పెన్ పవర్:** వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు భారత్ జట్టు ఆతిథ్య పాకిస్థాన్‌కు వెళుతుందా, వెళ్లదా? అనే సందేహాలు కొన్నాళ్లుగా వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ అంశంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు బీసీసీఐ క్లారిటీ ఇచ్చినట్టు తెలుస్తోంది. భద్రతా కారణాల రీత్యా భారత జట్టు పాక్‌లో పర్యటించబోదని స్పష్టం చేసినట్టు సమాచారం. భారత మ్యాచ్‌లన్నింటినీ దుబాయ్ వేదికగా ఆడతామని బీసీసీఐ కోరినట్టు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం పేర్కొంది.

కాగా భారత జట్టు తన ప్రతి మ్యాచ్ ఆడిన తర్వాత తిరిగి స్వదేశం వెళ్లిపోవచ్చుంటూ ఇటీవల బీసీసీఐకి పీసీబీ ప్రతిపాదించినట్టు కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ ప్లాన్‌ను కూడా బీసీసీఐ తిరస్కరించినట్టు సమాచారం. పాకిస్థాన్‌లో పర్యటించబోమని బీసీసీఐ క్లారిటీ ఇచ్చినట్టు కథనాలు వెలువడుతున్నాయి. కాగా భారత జట్టు పాక్‌లో పర్యటించే విషయమై ఐసీసీ కలగజేసుకునే అవకాశం లేదు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించాలని క్రికెట్ బోర్డులను ఒత్తిడి చేసే అధికారం ఐసీసీకి లేదన్న విషయం తెలిసిందే."ఇదే మా వైఖరి. దానిని మార్చడానికి ఎలాంటి కారణం లేదు. ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా వాళ్లకు తెలియజేశాం. భారత మ్యాచ్‌లను దుబాయ్‌కి మార్చాలని కోరాం" అని బీసీసీఐ అధికారి ఒకరు చెప్పినట్టు పేర్కొంది. కాగా పాకిస్థాన్ వేదికగా 2023లో ఆసియా కప్ జరిగింది. హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించిన ఈ టోర్నీలో భారత్ అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడింది. ఫైనల్ మ్యాచ్ కూడా శ్రీలంకలోనే నిర్వహించడం గమనార్హం.

# కుర్రాళ్లకు అవకాశాలు ఇద్దాం.. ఆ ఒక్క టోర్నీ ఆడి తప్పుకుంటా: ఆఫ్ఘన్ ఆల్‌రౌండర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్థాన్ వెటరన్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డేల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత అతను 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి వైదొలగనున్నాడు. ఈ విషయాన్ని ఆఫ్ఘన్ క్రికెట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ నసీబ్ ఖాన్ ధ్రువీకరించారు.

"నబీ తప్పుకోనున్నాడని వస్తున్న వార్తలు నిజమే. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ ముగిశాక అతను వన్డేల నుంచి వైదొలగనున్నాడు. కొన్ని నెలల ముందే ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకొచ్చాడు. మేం తన నిర్ణయాన్ని స్వాగతించాం. జట్టులోకి వస్తున్న యువ క్రికెటర్లు పట్ల అతను సంతోషం వ్యక్తం చేశాడు. యువ క్రికెటర్ల చేతిలో ఆఫ్గనిస్తాన్ క్రికెట్ భవిష్యత్ బాగుంటుందని నమ్మాడు. అతను వన్డేలకు ముంగింపు పలికినా, టీ20 ఫార్మాట్‌లో కొనసాగుతాడని ఆశిస్తున్నాం.." అని ఏసీబీ చీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.




**రెండు నెలలు ఆగితే.. 40 ఏళ్లు**


ప్రస్తుతం నబీ వయస్సు.. 39 ఏళ్లు. 1985 జనవరి ఒకటో తారీఖున జన్మించిన ఈ ఆఫ్ఘన్ ఆల్‌రౌండర్ మరో రెండు నెలల్లో 40వ వసంతంలోకి ఆడగు పెట్టనున్నాడు. ఈ నేపథ్యంలో తప్పుకోవాలని అతను తీసుకున్న నిర్ణయం సమ్మతించదగినదే. అందునా, యువ క్రికెటర్లు ఒక్కొక్కరిగా ఆఫ్ఘన్ జట్టులోకి ఎంట్రీ ఇస్తున్నారు. 2009లో అఫ్గాన్ జట్టు తరఫున అరంగేట్రం చేసిన నబీ 165 వన్డేల్లో 3,549 పరుగులు చేయడంతో పాటు 171 వికెట్లు పడగొట్టాడు.

అరుదైన రికార్డు ఈ ఏడాది ప్రారంభంలో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ ఆల్‌రౌండర్ల విభాగంలో అగ్రస్థానం దక్కించుకున్న నబీ.. అత్యధిక వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. బంగ్లా ఆల్‌రౌండర్ షకీబల్ హసన్‌ను వెనక్కినెట్టి నబీ టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. అప్పటికీ ఈఆఫ్ఘన్ ఆల్‌రౌండర్ వయసు 39 ఏళ్ల 43 రోజులు.

# నిప్పులు చెరిగిన రౌఫ్.. ఆస్ట్రేలియాపై పాక్ భారీ విజయం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా పర్యటనలో పాకిస్థాన్ ఆటగాళ్లు ఎట్టకేలకు గాడిలో పడ్డారు. తొలి వన్డేలో ఎదురైన ఓటమికి బదులు తీర్చుకున్నారు. శుక్రవారం(నవంబర్ 08) అడిలైడ్ వేదికగా ఈ ఇరు జట్ల మధ్య జరిగిన రెండో వన్డేలో పాక్ 9 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. పాక్ పేసర్ హారిస్ రౌఫ్ 5 వికెట్లు పడగొట్టి ఆసీస్ పతనాన్ని శాసించాడు.



**గంటకు 145కి.మీ వేగంతో బౌన్సర్లు**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ ను మొదట షాహీన్ షా అఫ్రిది దెబ్బకొట్టాడు. ఓపెనర్లు ఫ్రేజర్-మెక్‌గుర్క్(13), మాథ్యూ షార్ట్(19) పవర్ ప్లే ముగిసేలోపే పెవిలియన్ చేర్చాడు. అక్కడినుంచి హారిస్ రౌఫ్ ఆ బాధ్యతలు తీసుకున్నాడు. గంటకు 145కి.మీ వేగంతో పదునైన బౌన్సర్లు విసురుతూ ఆసీస్ బ్యాటర్లకు సవాల్ విసిరాడు. ఆ బౌన్సర్లను ఎదుర్కోలేక ఆసీస్ వీరులు పెవిలియన్‌కు క్యూ కట్టారు. స్మిత్(35), ఇంగ్లిస్(18), లబుచానే(6), ఆరోన్ హార్డీ(14), మ్యాక్స్‌వెల్(16).. ఇలా టాప్ బ్యాటర్లందరూ స్వల్ప స్కోరుకే వెనుదిరిగారు.

**విసిగించిన జంపా**

బౌన్సర్లను ఎదుర్కోలేక ఆసీస్ స్టార్ బ్యాటర్లంతా పెవిలియన్ కు క్యూ కడితే, ఆ జట్టు స్పిన్నర్ ఆడం జంపా మాత్రం పాక్ బౌలర్లను విసిగించాడు. వికెట్ ఇవ్వకుండా నసీమ్ షా, హస్నైన్, రౌఫ్‌ల సహనాన్ని పరీక్షించాడు. సిక్స్, ఫోర్ సాయంతో 18 పరుగులు చేసిన ఈ స్పిన్నర్.. జట్టు స్కోరు 150 పరుగులు దాటడంతో సహాయపడ్డాడు. మొత్తానికి ఆసీస్ 35 ఓవర్లలో 163 పరుగుల వద్ద ఆలౌట్ అయ్యింది.

**అయూబ్ మెరుపులు**

అనంతరం 164 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాక్ ఓపెనర్లు ఆడుతూపాడుతూ ఛేధించారు. పాక్ కేవలం ఒక వికెట్ నష్టపోయి 26.3 ఓవర్లలోనే మ్యాచ్ ముగించింది. ఓపెనర్లు సైమ్ అయూబ్(82బీ 71 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), అబ్దుల్లా షఫీక్ (69 బంతుల్లో 64 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలు సాధించారు. ఈ విజయంతో పాక్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది.

ఈ ఇరు జట్ల మధ్య నిర్ణయాత్మకమైన మూడో వన్డే నవంబర్ 10న పెర్త్ వేదికగా జరుగనుంది.

జాన్వీ కపూర్ గ్లామరస్ త్రోబ్యాక్ స్నాప్‌లు



# వరుణ్ తేజ్.. లైన్ లో మరో ఫ్లాప్ డైరెక్టర్?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగు సినిమా రంగంలో ఇటీవల వరుస డిజాస్టర్స్ అందుకున్న హీరోల్లో వరుణ్ తేజ్ ఒకరు. ఇక ఇప్పుడు ఈ మెగా ప్రిన్స్ తన సక్సెస్ ట్రాక్‌ను తిరిగి సెట్ చేసుకునేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న "మట్కా" చిత్రంతో మరలా బలంగా పుంజుకోవాలనే ఆశతో ఉన్నాడు. కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా, వరుణ్ తేజ్ అభిమానులను ఎంటర్‌టైన్ చేయడంలో విజయం సాధిస్తుందని నిర్మాతలు విశ్వసిస్తున్నారు. మూవీ ట్రైలర్‌కి మంచి స్పందన వచ్చింది, ఇందులోని మాస్ యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు వరుణ్ తేజ్ పాత్రలోని విభిన్న లుక్స్ ఈ చిత్రానికి పాజిటివ్ హైప్ తెచ్చాయి. "లక్కీ భాస్కర్"తో ఇటీవల సాలీడ్ హిట్ అందుకున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో నటిస్తుండగా, అదే సినిమాకు సంగీతం అందించిన జివి ప్రకాష్ కుమార్ కూడా మట్కా చిత్రానికి పని చేయడం మరో విశేషం. ఇక వరుణ్ తేజ్ మట్కా అనంతరం మరికొన్ని క్రేజీ కాంబినేషన్స్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

మట్కా తరువాత వరుణ్ తేజ్ ఎలాంటి ప్రాజెక్ట్ చేయబోతున్నాడు అనే ఆసక్తి కూడా ఉంది. లేటెస్ట్ టాక్ ప్రకారం, మేర్లపాక గాంధీ చెప్పిన కథను వరుణ్ తేజ్ అంగీకరించారని టాక్. రాయలసీమ నేపథ్యంలో హారర్ మరియు కామెడీ అంశాలను మిళితం చేసిన ఈ వెరైటీ కథతో ప్రేక్షకులను అలరించేందుకు గాంధీ సిద్ధమవుతున్నారు. కెరీర్ ప్రారంభంలో "వేంకటాద్రి ఎక్స్‌ప్రెస్" మరియు "ఎక్స్‌ప్రెస్ రాజా" సినిమాలతో హిట్‌లు అందుకున్న గాంధీకి ఆ తర్వాత పెద్దగా విజయాలు దక్కలేదు."కృష్ణార్జున యుద్ధం", "మాస్ట్రో" వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధించకపోయినప్పటికీ అతనికి మంచి అవకాశాలు అందుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి గాంధీ పక్కా హిట్ కోసం వరుణ్ తేజ్ కోసం కథ సిద్ధం చేశాడని టాక్. ఇదిలా ఉంటే, గద్దలకొండ గణేష్ వంటి మాస్ రోల్స్ తో మంచి క్రేజ్ తెచ్చుకున్న వరుణ్ తేజ్ ఆ తర్వాత విభిన్నమైన ప్రయోగాలు చేయడంతో మాస్ ఆడియన్స్ కొంత దూరమైపోయారని చెప్పవచ్చు. అందుకే మట్కాతో మళ్ళీ ఆ రేంజ్ కిక్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. ఈ చిత్రం హిట్ అయితే, వరుణ్ కెరీర్‌లో మరో మంచి మలుపు రావడం ఖాయం. అలాగే మరో కొత్త దర్శకుడికి కూడా వరుణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

హన్సిక తన ప్రత్యేకమైన స్టైల్‌తో అదరగొట్టింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com